సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 29 మార్చి 2025
పేజీలు 8

## 29, 30 తేదీల్లో ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 29, 30వ తేదీల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30కి ఒంగోలులో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరుగు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.30కి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 30వ తేదీన ఉదయం 8 గంటలకు మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ఒంగోలులో శ్రీ విశ్వావసు నామ ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు
### 2న శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్, పారిశ్రామికవేత్త అనంత్ అంబానీలు
### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ అన్సారియా





పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. పి.సి.పల్లి మండలం దివాకరపురంలో స్థాపించే బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి ఏప్రిల్ 2న రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, పారిశ్రామికవేత్త అనంత్ అంబానీ వస్తున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలోని పశ్చిమ



ప్రాంతాలైన మార్కాపురం, గిద్దలూరులలో కూడా రిలయన్స్ గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కరువు ఛాయలు, వలసలు ఎక్కువగా వుండే పశ్చిమ ప్రాంతంలో ఈ పరిశ్రమలు రావడం వలన ఉపాధి లభిస్తుందని, అభివృద్ధి జరిగి భూముల విలువ పెరుగుతుందని, రైతులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి చెప్పారు. పలు కంపెనీలు ఈ ప్రాంతంలో తమ యూనిట్లు పెడతామని ముందుకు వస్తున్నాయని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ దిశగా శాఖల వారీగా తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోఆర్అండ్‌బి ఎస్ఈ దేవానంద్, జడ్పీ సిఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వాటర్ పార్క్ రిసార్ట్స్ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి పల్లెపాలెం గ్రామంలో వాటర్ పార్క్, రిసార్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేర సమీక్ష సమావేశం నిర్వహించిన బాపట్ల ఎస్పీ తుషార్‌డూడీ




3 లో...







# ముస్లిం మైనార్టీల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

### సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలు, అధిక నిధులు కేటాయింపు
### రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి
### ఇఫ్తార్ విందులో మంత్రి స్వామి, ఎంపి మాగుంట, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం నాడు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మ్యారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైంది. ధనిక, పేద తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. సాటి మానవునికి మేలు చేయాలని ఖురాన్ చెప్తోంది. ముస్లిం మైనార్టీల అభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం. బడ్జెట్లో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రూ 5,434 కోట్లు కేటాయించాం, హజ్‌యాత్రకు రూ.14 కోట్లు కేటాయించాం, ఇమామ్‌లు, మౌజములకు ప్రతినెలా గౌరవ వేతనం ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మసీదులు, షాదీ ఖానాలకు మరమ్మతులు చేస్తున్నామని అన్నారు. ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఎంపి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మ్యారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదరులతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపి మాగుంట బైపాస్ సర్జరీ తర్వాత మొట్టమొదటగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం సంతోషకరమన్నారు. అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని దామచర్ల సత్య అన్నారు.



## సూర్య ఎనర్జీ సోలార్ సొల్యూషన్ దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం చీరాల రోడ్డు లో హెచ్.పి గ్యాస్ గౌడన్ వద్ద సూర్య ఎనర్జీ సోలార్ సొల్యూషన్ నూతన షాపుని ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో పుట్టపర్తి జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీ పుట్టపర్తి నారాయణ చార్యులు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్, డాక్టర్ జి రవి బాబు పుట్టపర్తి నారాయణ చార్యులు చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముల జయంతి జరుపుకోవాలని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని వారి జీవిత విషయాలను విద్యార్థులంతా తప్పక చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ ఏ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్, డాక్టర్ హెచ్ వి హేమకుమార్, డాక్టర్ కే లావణ్య, డాక్టర్ ఎ అశోక్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్రయాత్రను ప్రారంభించిన కలెక్టర్




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర యాత్ర ను బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు పాఠశాలలో కార్యక్రమాలకు భిన్నంగా విజ్ఞాన యాత్రలు విజ్ఞానాన్ని, వినోదాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని బాపట్ల జిల్లాలోని 110 మంది విద్యార్థులు వినియోగించుకున్నారని వారు పేర్కొన్నారు తిరుపతి, చెన్నైలోని ప్రాంతీయ విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను ఈ విద్యార్థులు సందర్శించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, డీఈవో శ్రీరామ్ పురుషోత్తం, ఎమ్మార్వో సలీమా, సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రసాద్‌ను పరామర్శించిన అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం టౌన్ 11వ వార్డ్ ఎస్సి బిసి కాలనీ నందు మందపాటి ప్రసాద్ ఇటీవల అనారోగ్యనికి గురై హాస్పిటల్‌లో చికిత్స అనంతరం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసన సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ప్రసాద్‌ని పరామర్శించారు.

# ఇసుక నిలువ పెంపు చర్యలకు ఆదేశాలు: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాబోవు వర్షాకాలం దృష్ట్యా ఇసుక రీచ్ లలో ఇసుక నీలువ పెంపుపై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వర్షాకాలంలో ఇసుక కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇసుక రీచ్ లో ఉన్న ఇసుక నిలువులపై గనుల శాఖ అధికారులను ఆరా తీశారు. గాజులంక-1, జువ్వలపాలెం బీచ్ నుండి ఇసుక తవ్వకా లకు ఇచ్చిన అను టమతులు ముగిసినం దున వాటిని రెన్యువల్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. గాజులంక-1 బీచ్ లో 50% వరకు ఇసుక తవ్వకాలు చేయ డమైనదని, జువ్వలపాలెంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదని అన్నారు. ప్రస్తుతం గాజులంక-2 బీచ్ లో 40 వేల టన్నులు ఇసుక నిలువలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. జూన్ 15 నుండి అక్టోబర్ మాసం వరకు వర్షాకాలం కారణంగా బీచ్‌ల నుండి ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఓలేరు బీచ్‌లో 74 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నదని తెలిపారు. వాటి తవ్వకాలకు సంబంధించి ఏజెన్సీ ఎన్నికకు చర్యలు తీసుకోవాలన్నారు. గాజులంక -1, జువ్వలపాలెం బీచ్‌ల రెన్యువల్ కొరకు సంబంధిత అనుమతులు పొందాలని అధికారులను ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ఏడి మైన్స్ రాజేష్ బాబు, జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ అనంతరాజు, రేపల్లె ఆర్డీవో రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు కమిటీలో అన్యమతస్తుల నియామకంపై నిరసన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: వక్ఫ్ బోర్డు లో అన్య మతస్తులను నియమించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ అన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జనరల్ సెక్రెటరీ మౌలానా ఫజలూర్ రహీం, జమైతుల్ ఉలేమా హింద్, దేవ బంద్ సంస్థ చైర్మన్ అర్షద్ మదిని ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాల పైబడినప్పటికీ ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం ముస్లింల కు అన్యాయం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డు ఆస్తులను ముస్లింలకు దక్కకుండా ఉండేందుకు అన్యమతస్తులను కమిటీలో సభ్యులుగా చేర్చడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముస్లింలను లక్ష్యంగా చేసుకొని వారి హక్కులను కాలరాయటమే పనిగా పెట్టుకుందన్నారు. ముస్లిం సోదరుల ప్రమేయం లేకుండా ఆర్టికల్ 370 , త్రిబుల్ తలాక్ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం అమలుచేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అంజుమన్ కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం, ఉపాధ్యక్షులు షేక్ బాజీ ,జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రఫీ,ట్రెజరర్ మీరా సాహెబ్, సభ్యులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు 20 శాతం మజూరి: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: చేనేత కార్మికులకు 20% మజూరి పెంచుతున్నాం అని ఆరుంబాక చేనేత సహకార సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు తెలిపారు. శుక్రవారం చెరుకుపల్లి లోని ఆరుంబాక చేనేత సహకార ఉత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్ సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం చేనేత రంగంపై ఉన్న స్కీములు రద్దు చేయడంతో సహకార వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని చేనేత రంగానికి మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. సొసైటీలో పనిచేస్తున్న చేనేత కార్మికులకు త్రీఫ్ట్ ఫండ్, యారో సబ్సిడీ నీ కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే ఈ బడ్జెట్లో చేనేత సంఘాలకు ఐదు కోట్లు కేటాయించారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు, పవర్ మగ్గాల్లో పనిచేసే కార్మికులకు 500 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నట్లు రెండు రోజులు క్రితం కూటమి ప్రభుత్వం జీవో విడుదలు చేశారు. అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతరపు వెంకట సుబ్బారావు, కందుల నాగేశ్వరరావు, పెనుమర్తి రత్తయ్య, దివి వెంకట శ్రీమన్నారాయణ, బట్టు గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనకు విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతాం



నగరం, మేజర్‌న్యూస్: తీరప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో కళాశాల విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని ప్రోగ్రామ్స్ చేస్తామని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి హామీ ఇచ్చారు. శుక్రవారం కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17 మల్టీ నేషనల్ కంపెనీలతో మెగా జాబ్ మేళా ఆయన ప్రారంభించి మాట్లాడారు. పలువురు వక్తలు మాట్లాడు తూ జాబ్ మేళాలో పాల్గొన్న ఆయా కంపెనీల వివరాలు, అందించే జీతభత్యాలు, ఉద్యోగం పొందేందుకు ఇంటర్వ్యూలో ఎలా నెగ్గాలో మెళకువలను వివరించారు. జాబ్ మేళాలో హెటిరో, జెన్‌పాక్ట్, మెడ్‌ప్లస్ తదితర 17 మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొన్నాయి. 350 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 143 మందిని ఎంపిక చేసి, మరో 40 మందిని పరీక్షా ఫలితాలు ఈ విద్యా సంవత్సరం అనంతరం నియామక పత్రాలు అందించేం దుకు షార్ట్ లిస్టెడ్‌గా పొందుపర్చారు. కార్యక్రమంలో పాలక వర్గ వైస్‌చైర్మన్ నర్రా వెంకటకృష్ణప్రసాద్, అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఏపీ ప్రోగ్రాం మేనేజర్ సిహెచ్ మోహన్, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ప్రతినిధులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు తొలగింపు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లపల్లి గ్రామం నుండి వరపర్లకు వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి రోడ్డు పైకి రావడంతో వాహన చోదకులు పొలాలు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించేందుకు వల్లాపల్లి గ్రామానికి చెందిన పత్తిపాటి వెంకటరావు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) నాట్స్ ప్రెసిడెంట్ నూతి బాపయ్య చౌదరి,నోట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర బాబు దృష్టికి సమస్యను తీసుకువెళ్లాడు.దీంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మన గ్రామం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఐదు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిల్లా చెట్లను పూర్తిగా తొలగించారు. దీంతో వాహన చోదకులు, గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## మానవత్వం చాటుకున్న మంత్రి కందుల దుర్గేష్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడివి గ్రామంలో నూతన రిసర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు వస్తున్న క్రమంలో బాపట్ల కు సమీపంలో రహదారిపై ట్రాక్టర్ బస్సు ఢీకొన్న సంఘటన చూసి కాన్వాయ్ ను ఆపించి తానే స్వయంగా వెళ్లి సిబ్బంది సాయంతో కాలవలోకి వెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్ ను రోడ్డు మీదకి తీసుకువచ్చి పరామర్శించి తన కారులో ఉన్న మంచినీళ్లు తెప్పించి తాగిపించి క్షతగాత్రుడుని 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు మంత్రి దుర్గేష్. ప్రమాద తీవ్రత తక్కువ అవటంతో స్వల్ప గాయాలతో బయటపడ్డ ట్రాక్టర్ డ్రైవర్.

## పదో తరగతి పరీక్షలకు 317 మంది హాజరు



నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 328 మంది విద్యార్థులకు 317 మంది హాజరు కాగా 11 మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యారని ఎంఇఓ పులి లాజరు చెప్పారు. ధూళిపూడి టిబి హైస్కూలులో 48 మంది విద్యార్థులకు 44 మంది హాజరుకాగా నలుగురు గైర్హాజరయ్యారన్నారు. ఉల్లిపాలెం ఎజడ్‌పి హైస్కూలు 146 మంది విద్యార్థులకు 144 మంది, గతంలో ఫెయిల్ అయిన ఒక్క విద్యార్థి హాజరు కాగా ఇద్దరు గైర్హాజరయ్యారన్నారు. ముత్తుపల్లి జడ్‌పి హైస్కూలు 130 మంది విద్యార్థులకు 125 మంది, గతంలో ఫెయిల్ అయిన ముగ్గురు హాజరు కాగా 5 గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఓ లాజరు చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో వాటర్ ఫిల్టర్



కొల్లూరు, మేజర్‌న్యూస్: అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలకు పరిశుభ్ర మైన త్రాగునీరు అందించేందుకు ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం సొంత భవనాలు కలిగిన అంగన్వాడీ కేంద్రా ల్లో వాటర్ ఫిల్టర్ బాక్స్‌లను ఏర్పాటు చేసిందని ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని గన్నవరపు విజయలక్ష్మి తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన ఎనిమిది మందికి కాజ చంద్రమౌళి,ఉపర్తి కోటేశ్వరరావు,చింతర్లంక ఖాదర్ నాథ్ వెంకట్, దేవరకొండ నాగలక్ష్మి,చిలుకోటి లలిత,పరిశ బేబీ,గుడ్దంటి పుష్ప,చింతా నాగలక్ష్మి, ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స చేసుకున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు ల రూపంలో కాజ చంద్రమౌళి కి రూ 60,557 లు, ఉపర్తి కోటేశ్వరరావు కు రూ 57,522 లు,చింతర్లంక ఖాదర్ నాథ్ వెంకట్‌కు రూ 42,000 లు, దేవరకొండ నాగలక్ష్మి కి రూ 37,142లు,చిలుకోటి లలిత కు రూ 30,786 లు,పరిశ బేబీకి 30,028 లు,గుడ్దంటి పుష్ప కు రూ 27,114 లు,చింతా నాగలక్ష్మి గారికి 13,350 లుమొత్తం రూ 2,98,499 లు మంజూరు చేసి ఉన్నారు. వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి,శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు శుక్రవారం అందించారు.




# సెలవుపై వెళ్లిన తహసీల్దార్

## పనుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రజలు

పొదిలి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.వి.కృష్ణారెడ్డి గ్రూప్ వన్ పరీక్షల కోసం సిద్ధమయ్యేందుకు 45 రోజులు సెలవుపై వెళ్లారు. సెలవుపై వెళ్ళినప్పటికీ ఇంచార్జ్‌కి తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించకపోవడంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు నిత్యం కార్యాలయం చుట్టూ తిరిగి వెళ్లిపోవడం నిత్యకృత్యంగా మారింది. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో వ్యవసాయ పనులు ఆపుకొని, తహసీల్దార్ కార్యాలయంలో తమ వ్యక్తిగత పనుల కోసం వచ్చే ప్రజలకు అక్కడ సిబ్బంది సమాధానం చెప్పకపోతుండడంతో నిరాశతో వెనుదిరిగి వెళ్తున్నారు. దీంతో వివిధ పనులపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఇన్‌ఛార్జిని నియమించి వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# మక్కెన థామస్ 74వ సారి రక్తదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ 74వ సారి రక్తదానం చేశారు. ఒంగోలులోని జీజీహెచ్ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్‌కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తం ఇచ్చారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమేనని అన్నారు. ఆరోగ్యంగా ఉన్నంత వరకు తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తామన్నారు. యువత కూడా ఆలోచన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బృందం మక్కెన థామస్‌కు సర్టిఫికేట్, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

# ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్ర పరీక్ష

## పరీక్షల విభాగం సహాయ కమిషనర్ కె.శివకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 31న జరగాల్సిన 10వ తరగతి సామాజికశాస్త్ర పరీక్ష 01-04-2025 తేదీకి మార్చబడిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్ తరపున పరీక్షల విభాగం సహాయ కమిషనర్ కె.శివకుమార్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు అందరూ సంబంధిత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెలియ జేయాలన్నారు.

# పెంచిన విద్యుత్ సర్‌ఛార్జీలు రద్దు చేయాలి

## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

## విద్యుత్ భవన్ వద్ద సిపిఎం నిరసనలో నేతలు డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలకు పెను భారమైన విద్యుత్ సర్ చార్జీలు, సెకి ఒప్పందం, టైమ్ ఆఫ్ డే అమలు వంటి విధానాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు, సర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజల సంపదను దోచుకుని అదాని వంటి కార్పొరేట్లకు కట్టబెట్టొద్దని సిపిఎం నేతలు ప్రభుత్వానికి హితవు పలికారు. శుక్రవారం నాడు స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు చార్జీలు, సెకి ఒప్పందం రద్దు, విద్యుత్ సంస్కరణ లను వ్యతిరేకిస్తూ ఒంగోలు విద్యుత్ భవన్ వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆ పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ప్రతిపక్షంలో ఉన్నపుడు విద్యుత్ ఒప్పందాలను వ్యతిరేకించడం, అధికారం చేపట్టాక అవే సంస్కరణలను చేపట్టి ప్రజలపై భారాలు మోపడం రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిందని వారు దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక రీతిగా, అధికారం చేపట్టాక మరో రీతిగా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ సహించబోరని, తగిన సమయంలో, తగినవిధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ 2000లో విద్యుత్ బోర్డును మూడు ముక్కలుగా చేసి మొదటి సారి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పిన అంశాన్ని ఆ ప్రభుత్వం మరువకూడదన్నారు. ఆ తర్వాత పదేళ్లపాటు ఏ ప్రభుత్వం కూడా విద్యుత్తు జోలికి పోవడానికి సాహసించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు వి. బాలకోటయ్య, కే. రమాదేవి, పి. కల్పన, నగర నాయకులు తంబి శ్రీనివాసులు, టి. మహేష్, దామా శ్రీనివాసులు, బివి రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ





బాపట్ల మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిటిఎన్ఎస్ నివేదికను ఆధారం చేసుకొని కేసుల దర్యాప్తు, ఛార్జ్ షీట్ నమోదు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రాత్రి సమయాలలో గస్తీ విధులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగే వారిపై తీసుకోవలసిన చర్యలు, శక్తి యాప్ గురించి అవగాహన, పి.జి.ఆర్.ఎస్ అర్జీల విచారణ తదితర విషయాల పై జిల్లా పోలీస్ అధికా రులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేయాలన్నారు. హైవేల దగ్గరలో ఉన్న వెంచర్లు, శిథిలావస్థలో, నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. అటువంటి ప్రదేశాలపై నిఘా ఉంచాలన్నారు. తరచూ ఆ ప్రదేశాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. డ్రోన్‌ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయాలన్నారు. ఆ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి చర్యలతో పాటు ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవి సెలవుల్లో చాలామంది విహారయాత్రలకు బంధువుల ఇళ్లకు తీర్థయాత్రలకు వెళుతుంటారన్నారు. ఆ సమయాలలో వారి గృహాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా వేసవి తాపంతో చాలామంది ఆరుబయట నిద్రిస్తూ ఉంటా రన్నారు. ఆ సమయంలో ఇంటికి తాళాలు వేయకుండా ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుం దన్నారు. కనుక పోలీస్ అధికారులు వారి పరిధిలో గస్తీ విధులను ముమ్మరం చేయాలన్నారు. ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు.

# పట్టణాల్లో విస్తరిస్తున్న 'అమెజాన్ ఫ్రెష్'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చిన్న పట్టణాల్లో కూడా అమెజాన్ ఇండియా అమెజాన్ ఫ్రెష్ విస్తరిస్తుంది. దేశవ్యాప్తంగా 170పైగా నగరాలు, పట్టణాల్లో తన సేవలను కొనసాగిస్తుంది. తాజాదనం, నాణ్యతను నిర్ధారించడానికి, అమెజాన్ ఫ్రెష్ విక్రేతలు పండ్లు, కూరగాయలను 11,000 రైతుల నుండి సేకరిస్తారు. అన్ని ఉత్పత్తులు కస్టమర్ వద్దకు చేరడానికి ముందు తీవ్రమైన '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ప్రక్రియకు గురవుతాయి. నాణ్యత కోసం ఈ నిబద్ధత అనేది అమెజాన్ ఫ్రెష్ కోసం పెరిగిన కస్టమర్ల ప్రాధాన్యతకు తోడ్పడింది. అమెజాన్ ఫ్రెష్ ఇండియా డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ 170పైగా పత్తణాలు, నగరాలకు మా విస్తరణ అనేది భారతదేశపు టియర్- 2, టియర్-3 పట్టణాలు, నగరాలు, అంతకు మించి చేరుకోవడాన్ని విస్తరించడానికి అనుమతినిచ్చింది. పోటీయుత ధరలకు కస్టమర్లు ఉన్నతమైన నాణ్యత గల కిరాణా సరుకులు పొందేలా, వారి ఇంటి వద్ద సౌకర్యవంతంగా అందచేయడానికి అవకాశం కల్పించింది. ఇంకా ఎన్నో పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ విస్తరణ అంటే మరింత మంది కస్టమర్లు ఇప్పుడు అమెజాన్ ఫ్రెష్ విక్రేతలు, బ్యాంక్ భాగస్వాముల నుండి గొప్ప ఆదాలు, ఉత్తేజభరితమైన డీల్స్‌ను ఆనందిస్తూనే తమ వారపు, నెలవారీ కిరాణా బాస్కెట్లను రూపొందించుకోవడం అని అర్థం. ఈ విస్తరణ అనేది భారతదేశంవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్ లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉంది.

# ఢిల్లీ 'మెడికల్ ఫెయిర్'లో డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: భారత వైద్య పరికరాల రంగం అభివృద్ధి ఎజెండాగా ఢిల్లీలో 'మెడికల్ ఫెయిర్' జరుగుతోంది. ఈ కార్యక్రమానికి 20 దేశాల నుంచి ప్రతినిధులు రావడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ముఖ్యంగా మెడికల్ డివైజెస్ సరికొత్త ఆవిష్కరణల గురించి ప్రధానంగా చర్చ జరిగింది. వైద్య రంగంలో పురోగతి రోగనిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచడమే కాకుండా చికిత్సా విధానాలు సులభతరం చేయడానికి అవసరమైన పరికరాలను మరింత అభివృద్ధి చేసే విధానాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ డివైజెస్ వైస్ ప్రెసిడెంట్ సంకినేని వేణుగోపాల్ రావు, ఎస్ఆర్ సి లాబొరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**ONGOLE MUNICIPAL CORPORATION**

**E-Procurement Tender Notice No. - 577 to 596/2024-25, Dt. 28-03-2025**

| | | 577 to 582 / 2024-25 | 583 to 596 / 2024-25 |
|---|---|---|---|
| 1. | Number of Works | 6 | 14 |
| 2. | Total value of works | Rs. 30.25 Lakhs | Rs. 179.10 Lakhs |
| 3. | Download Start Time | 29.03.2025 @ 4.00 PM | 29.03.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | 02.04.2025 @ 4.00 PM | 05.04.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph. : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

# వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్ చైర్మన్,బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాపట్ల నియోజకవర్గంలో ఉన్న మసీదులలో ఉండే ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫా పంపిణీ చేసి అందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ యొక్క ముఖ్య ఉదేశ్యం లేనివారికి సహాయం చేయడం, శాంతి



సౌభ్రాత్వం.అందుకే ఆ దేవుడు నాకు ఇచ్చినంతలో ఇలా ముస్లిం సోదరులకు అండగా నిలుస్తుంది అని అన్నారు.మా వేగేశన ఫౌండేషన్ ద్వారా గత తొమ్మిదేళ్ళుగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు,ఇమామ్ లు, మౌజన్ లకు రంజాన్ తోఫాలు అందించడంతో పాటు,మసీదు ల అభివృద్ధి కి ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పిట్టల వాని పాలెం మండల అద్యక్షులు అఫ్జల్,రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరీద్ మస్తాన్, యూనిట్ ఇన్ ఛార్జ్ ఖాన్,కాలేషా, తెలుగుదేశం,జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మసీదులకు రంజాన్ శోభ

రేపల్లె, మేజర్‌న్యూస్: పవిత్ర మైన రంజాన్ మాసం సందర్భంగా రేపల్లె పట్టణంలో మసీదులు విద్యుత్ దీపాల వెలుగులతో శోభాయమానంగా వెలుగుతున్నాయి. రంగు రంగుల కలర్స్ మసీదులకు మసీదు కమిటీ నిర్వాహకులు వేయించడంతో రంజాన్ శోభ సంతరించుకుంది. గత నెల రోజులుగా ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు చేస్తూ మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. రంజాన్ పండుగ రెండు రోజులు ఉండటంతో రేపల్లె పట్టణంలోని పలు మసీదులను విద్యుత్ దీపాలతో రంగురంగుల బలుపులతో అలంకరించారు. పలు మసీదులలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు.

## చిత్రపటాలకు పాలాభిషేకం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీర అభివృద్ధికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషి ఫలితంగా సూర్యలంక పర్యాటక అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 97 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అక్కడి ప్రాంతవాసుల జీవితాల్లో వెలుగులు నింపిన సందర్భంగా సూర్యలంక సముద్రతీరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పర్యాటక శాఖ సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి వారి కృతజ్ఞతలు తెలియజేసిన అడవి గ్రామ పంచాయితీ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు.

## వైభవంగా కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డులో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవ స్థానంలో శుక్రవారం అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమంను నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారికి ఉదయము పంచామృత అభిషేకాలు నిర్వహించి, అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ముండ్లమూరు మండలం కెల్లంపల్లి గ్రామంకు చెందిన మోదుళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆయన ధర్మపత్ని పెద్దమ్మాయి కుమారులు శివారెడ్డి, వెంకటరెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాజా నాగమ్మ ఎస్ కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక బడ్జెట్‌పై కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ వార్షిక 2025-2026 బడ్జెట్ సమావేశం శుక్రవారం చైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్యే మాలకొండయ్య హాజరయ్యారు. 62.65 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీ అభివృద్ధికి సభ్యులందరూ సమన్వయంతో మెలగాలన్నారు. ముఖ్యంగా ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం ఈ కామర్స్ నందు మహిళ ఎస్‌హెచ్‌జి ఉత్పత్తులు సాధకారిత నందు మెప్మా సమస్త సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ మెప్మా మేనేజర్, ఆర్పీలకు ఎమ్మెల్యే అందజేశారు. మహిళల సాధికారతను ప్రోత్సహించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా స్వతంత్రంగా జీవించగలుగుతారు తమ



ఉత్పత్తులను ఈ కామర్స్ సంస్థ ఎస్‌హెచ్‌జి ద్వారా తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి సహాయ పడతాయి తద్వారా ఆదాయం సంపాదిం చగలుగుతారు. సందర్భంగా చీరాలకు 50 పడకల ఐసీయూ యూనిట్ మంజూరులో ప్రముఖ పాత్ర పోషించిన ఎమ్మెల్యే మాలకొండయ్య కౌన్సిలర్లు, మున్సిపాలిటీ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రషీద్, మెప్మా సీఎం కొండయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఇస్లాం పేట వీధిలో పవిత్రమైన రంజాన్ మాసంలో ఒక్క పొద్దులు ఉన్న ముస్లిం సోదరులకు శుక్రవారం ఎస్‌కే రషీద్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు ఎస్.కె రషీద్‌తో పాటు ముస్లిం సోదరులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ నెల ఎంతో పవిత్రమైనదని ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, న్యూ స్వప్న హెూటల్ కృష్ణ, టిడిపి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మంత్రితో కలసి హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాలరూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రూరల్ దానవయపేట నూతనంగా ఏర్పాటు చేసిన వీ రిసార్ట్ హెూటల్‌ను సాంస్కృతిక, సినిమా ఫొటోగ్రఫి, పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్‌తో కలసి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల జిల్లా బుడా చైర్మన్ సలగల రాజశేఖర్, అధికారులు,



తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ ఎక్స్‌పో పోటీల్లో మెరిసిన రైజ్ విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రైజ్ కృష్ణ సాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, ఒంగోలు, ఇఇఇ విభాగానికి చెందిన విద్యార్థులు, వివిధ ప్రతిష్టాత్మక కళాశాలలలో జరిగిన పోస్టర్ ప్రదర్శన మరియు ప్రాజెక్ట్ ఎక్స్పో పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకున్నారని కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ పోటీలు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ, పీబీఆర్ విశ్వోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, రామిరెడ్డి సుబ్బిరామి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్, డాక్టర్ శామ్యూయేల్ జార్జ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ,



చిత్తూరు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఈ నెల 21, 22, 24 తేదీలలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో రైజ్ కళాశాలల నుండి ద్వితీయ, తృతీయ సంవత్సరపు విద్యార్థిని విద్యార్థులు లోయ ప్రాంతాలు, యూ-టర్నులో రోడ్ యాక్సిడెంట్ల నివారణ, అధిక విద్యుత్ వోల్టేజి కారణంగా గృహ పరికరాల రక్షణ, డ్రైవర్ నిద్రలేమి కారణంగా ప్రమాద నివారణ అంశములపై వివరణకు ప్రథమ బహుమతి, పోస్టర్ థీమ్/టైటిల్ - ఇండోర్ హెూమ్ మానిటరింగ్, కంట్రోల్ సిస్టమ్ డిజైన్, అమలు అంశాలకు సంబంధించి పోస్టర్ ద్వారా ప్రదర్శించి ప్రథమ బహుమతులు గెలుపొందారన్నారు. కళాశాల చైర్మన్ ఐ.సి. రంగమన్నారుగారు రైజ్ విద్యారులను బహుమతులను గెలుచుకొన్నందుకు ప్రశంసించారు. మరింత మంది విద్యార్థులు ఇలాంటి ప్లాట్ఫారమ్లను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు.

# నేడు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను శనివారం ఉదయం 10గంటలకు స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొంటున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు,క్లస్టర్ ఇంచార్జి ఎన్.సి.మాలకొండయ్య, నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని అదేవిధంగా కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి హాజరవుతున్నట్లు అనంతరం తెలుగుదేశం జనసేన



బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని మండలంలోని కూటమి నాయకులు ప్రతిఒక్కరు పాల్గొనాలని వెంగయ్య,నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, కె.వెంకటకొండయ్య,రాయని వెంకటేశ్వర్లు, చావా చంద్రశేఖర్, అల్లూరయ్య,రమణారెడ్డి, నాగరాజు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో టిడిపి సుస్థిరం

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ఎప్పటికీ తెలుగుప్రజల హృదయాల్లో సుస్థిరంగా ఉంటుంది. దేశంలో ఏ రాజకీయపార్టీకి లేని విలక్షణత, విభిన్నత, వినూత్నత తెలుగుదేశం పార్టీ సొంతం. ఆ లక్షణాలే పార్టీని తెలుగుజాతి మనసుల్లో నిలిపాయి. తెలుగుప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ ఏర్పాటు ప్రకటన చేసిన ముహూర్తబలం, వేళావిశేషం చాలా గొప్పవి. పేద, బడుగు, బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికపురోభివృద్ధి కోసం ఆ మహనీయుడు పాటుపడ్డారు. ఎన్టీఆర్ అనంతరం పార్టీపగ్గాలు చేపట్టిన చంద్రబాబు తెలుగుదేశం ఖ్యాతిని ఖండాంతరాల్లో ఇనుమడింపచేశారు. తెలుగువారి శక్తియుక్తులను ప్రపంచానికి పరిచయం చేసిన దార్శనికుడిగా, తెలుగుమహిళల ఆర్థిక క్రమశిక్షణను, ఓర్పు..నేర్పులతో



కూడిన వారి నిర్వహణా సామర్థ్యాలను డ్వాక్రాసంఘాల రూపంలో బహిర్గత పరిచిన గొప్ప నాయకుడిగా చంద్రబాబు నిలిచారు. ఆయన అనుభవం.. ఆలోచనలే గత పాలకుల విధ్వంసానికి బలైన రాష్ట్రానికి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయి. కూటమి ప్రభుత్వాన్ని ప్రజల ఆశలు..ఆకాంక్షల సాకారం దిశగా ముందుకు నడుపుతున్నాయనడం అతిశయోక్తి కాదు. ఎతెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నిర్మాణం, బలోపేతంలో కీలకపాత్ర పోషించిన కార్యకర్తలు, నాయకులు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. తెలుగుదేశం కుటుంబ సభ్యుడిగా ఎన్నోఏళ్లుగా ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నందుకు గర్విస్తున్నా అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం తెలిపారు.





# జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో సత్తా చాటాలి: తహసీల్దార్

పంగులూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతమైన పంగులూరులో ఎస్ ఆర్ ఆర్ అకాడమీ ద్వారా ఉత్తమ శిక్షణ అందిస్తూ అంతర్జాతీయస్థాయి ఖోఖో క్రీడాకారులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని, క్రీడాకారులు జాతీయ స్థాయిలో సత్తా చాటాలని మండల తాసిల్దార్ సింగారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం పంగులూరులోని ఎమ్మెస్సార్ అండ్ బి ఎన్ ఎం జూనియర్ కళాశాల లోని ఎస్ ఆర్ ఆర్ అకాడమీలో గత 15 రోజుల నుండి జరుగుతున్న 57వ జాతీయ స్థాయి ఖోఖోలో పాల్గొనే రాష్ట్ర ఖోఖో జట్టుకు నిర్వహిస్తున్న కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో తాసిల్దార్ సింగారావు, రాష్ట్ర ఖోఖో సంఘ కార్య దర్శి మేకల సీతారామిరెడ్డి పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. ఎస్ ఆర్ ఆర్ అకాడమీ తరపున మేకల జయరామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మేకల సీతారామరెడ్డి ఉషారెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులను బహుకరించారు. వాటిని మండల తాసిల్దార్ సింగారావు, ప్రకాశం జిల్లా కొచ్‌డి లక్ష్మీనారాయణరెడ్డి మేనేజర్ గురు ప్రసాద్‌లు క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోకో కార్య దర్శి మేకల సీతారామరెడ్డి మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ పట్టణంలో జరిగే 57వ జాతీయస్థాయి కోకో పోటీల్లో పాల్గొనే పురుషుల జట్టుకు ఎస్ ఆర్ ఆర్ అకాడమీలో ప్రత్యేక శిక్షణను అందించినట్లు తెలిపారు. దీనికి సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ కే అహమ్మద్, ఎస్.కె ఆలీ నవాజ్, వీఆర్వో చింపారావు పాల్గొన్నారు

**జాతీయ కోకోలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టు**

కే.రామ్మోహన్ (ప్రకాశం), జెనితేష్ (విజయ నగరం), ఎం ఫణి కుమార్ (ప్రకాశం,) వి భాను ప్రసాద్ (విజయనగరం), పి.నరసయ్య (విజయ నగరం), కే.వంశీ(ప్రకాశం)జి.సంతోష్ (అనంత పురం), ఏం సాయి వెంకట్ (ఈస్ట్ గోదావరి), కే మహేష్( ప్రకాశం), ఏం ప్రసాద్( ప్రకాశం, )హెచ్ రాజేష్( చిత్తూరు), కే ప్రవీణ్( శ్రీకాకుళం), బి కిరణ్ (విశాఖపట్నం), ఏ వీరాంజనేయులు (ప్రకాశం), వై వర్షిత్ ముకుంద యాదవ్ (కృష్ణ,) జి నాగవెంకటశివ( ప్రకాశం), హరిప్రసాద్ (కడప) పాల్గొంటున్నారు.

# డిఆర్‌డిఏ పి డి ఆకస్మిక తనిఖీ




పొదిలి, మేజర్‌న్యూస్: వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో జరుగుతున్న బివార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళికబి ఎన్యూమ్ రేటర్స్ మరియు విఓఏల శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ పి నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిక్షణా తరగతుల్లో భాగంగా ఎన్యూమరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎన్యూమరేటర్స్ సంఘ సభ్యులను సమావేశపరిచి ఖచ్చితమైన రుణ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. 2025-26 సంఘ సభ్యులకు ఏ నెలలో ఏ అవసరానికి ఎంత మొత్తం కావాలో యాప్ నందు నమోదు చేయాలనీ చెప్పారు నువ్వు మళ్ళీ పోవడం.దీనికి మండల స్థాయి సిబ్బంది, విఓఏలు,ఎన్యూమరేటర్స్‌కు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎం కే గోపాలకృష్ణ, సి సి లు యు.రాజయ్య, కే. వెంకటరెడ్డి, యం. దాసు, మండల సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మెహరున్నీషా బేగం, అకౌంటెంట్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# పదోన్నతితో ఇంకా మెరుగైన సేవలందించాలి

## జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయం లోని పరిపాలనా విభాగంలో పని చేస్తున్న అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్‌కె ఎండి ఉస్మాన్ బాషా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉస్మాన్ బాషాకు అభినందనలు తెలియచేసినారు. పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని, ఇకపై మరింత నిబద్ధతగా విధులు నిర్వర్తించాలని తెలియజేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పదవి పోలీస్‌శాఖలో చాలా కీలకమైనదని, పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పదోన్నతి పొంది ఏవో ఈగల్, డీజీపీ ఆఫీస్, మంగళగిరికి బదిలీపై వెళ్లి అక్కడ ఆఫీస్‌లో కూడా సిబ్బందికి ఉత్తమసేవలు అందించాలని, వృత్తిజీవితంలో మరిన్ని పదోన్నతులు, పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏవో రామ్మోహన్‌రావు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని ప్రణతి హాస్పటల్‌లో గోపాల నగరానికి చెందిన ఆటో డ్రైవర్ రంగాశెట్టి శాంతారావు ఆరోగ్యం బాగాలేని పరిస్థితుల్లో లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్కు సమాచారం ఇవ్వడంతో క్లబ్ సభ్యులు అందరూ కలిసి వ్యక్తికి 22,000 రూపాయలు ఆర్థిక సహాయం మరియు పండ్లు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో క్లబ్బు ఫౌండర్ కూరపాటి రమేష్, కార్యదర్శి గ్రంధి పార్థసారథి,పూర్వ అధ్యక్షులు తమ్మన ఆంజనేయులు ,మిరియాల కృష్ణమూర్తి, వంకదార సతీష్, నేరెళ్ల రాంబాబు, బియ్యపు విజయ్, శ్రీనివాసరావు, చంద్ర మాస్టర్, పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి

## డిఆర్వో ఓబులేసుకు ఎంఎస్‌పిఎస్ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిని హత్య కేసుగా నమోదు చేసి, సిబిసిఐడి విచారణ చేపట్టాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్రఅధ్యక్షులు కొమ్ము సుజన్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.సిహెచ్. ఓబులేస్‌కు మాదిగ సంక్షేమ ప్రతినిధుల బృందంతో కలిసి సుజన్ మాదిగ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో అనుమానస్పదంగా మృతి చెందిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణం సహజ మరణం కాదని, ఉద్దేశపూర్వకంగానే క్రైస్తవ్యాన్ని ఓర్వలేని దుండగులు ఆయనను హత్య చేశారని డిఆర్ఓకు తెలియజేశారు. క్రైస్తవ బోధకుడైన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్, గత రెండు రోజుల క్రితం అనుమానస్పద మృతి చెందారని, ఆ మృతి పట్ల పలు అనుమానాలు రేకెత్తించే విధంగా ఉన్నాయని, ఈ కేసుపట్ల రాష్ట్ర ప్రభుత్వం సిబిసిఐడితో విచారణ చేపట్టాలని ఆయనకోరారు. డిఆర్వోను కలిసిన వారిలో ఎమ్మెస్ పిఎస్ ప్రతినిధులు కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, పత్రా బంగారం, వంశీ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దోస్తీ ఫౌండేషన్ ముస్లిం పేద కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పేద ముస్లింలకు దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పేద ముస్లింలకు నిత్యావసర సరుకులతో పాటు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ, డాక్టర్ జహంగీర్ చేతుల మీదుగా సరుకులు అందజేశారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లింలకు ఫౌండేషన్ ద్వారా పదేళ్లుగా నిత్యావసర సరుకులు అందజేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. దీనితో పాటు అనేక సందర్భాల్లో పేదలకు పేద విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ముస్లింలకు నిత్యావసర సరుకులు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. రంజాన్ పండగ పూట పస్తులు ఉండకుండా పేద ముస్లింలకు సేవా కార్యక్రమం అందజేయటం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు జానీ, షేక్ అబ్దుల్ రవూఫ్, నత్తల శ్రీనివాసరావు, తిరుపతిరావు, సగీనా ఎంఏ సలార్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం



బేస్తవారిపేట మేజర్‌న్యూస్: బేస్తవారిపేట పంచాయతీ నెహ్రూ బజార్ రోడ్డు నాలుగు కూడల మధ్య ఇటీవల మురుగనీరు పైకి రావడంతో రోడ్డు మీదికి కాలువ తీశారు, ఆ కాలువ పై కల్వర్టు నెలలు జరుగుతున్న నిర్మాణం చేపట్టకపోవడంతో మహిళలు, స్కూల్ విద్యార్థులు, ఆ రహదారుల వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఇప్పటికైనా నాయకులు అధికారులు చొరవ తీసుకొని వెంటనే నిర్మాణం మొదలు పెట్టాలని స్థానిక ప్రజలు విన్నవించుకుంటున్నారు.

# నారాయణస్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.2,13,456లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం హుండీల ఆదాయం 2,13,456 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. శుక్రవారం దేవస్థానం ఆవరణలో భైరవకోన ఇఓ డి.వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తేదీ 27-02-25 నుండి 28-03-25 వరకు అనగా నెలరోజులకు ప్రధాన హుండీ ద్వారా 1,95,010 అన్నదానం హుండీద్వారా 18,446 మొత్తం 2,13,456 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, భైరవకోన ఇఓలు శ్రీగిరిరాజు నరసింహబాబు, డి.వంశీకృష్ణారెడ్డి, ధర్మకర్త కె.చినఆదినారాయణ, అర్చకులు యం.ప్రసాదు శర్మ, సేవకులు కె.వెంకటరావు, దేవస్థానం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కొలలపూడిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని వినతి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సచివాలయ కార్యదర్శి సుధాకర్ కి గ్రామంలో రెవెన్యూ సంస్థలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సమస్యలు సృష్టించి సమస్య పరిష్కరించేందుకు రైతుల వద్ద చలానా కట్టించుకుంటున్నారు.ఎన్ని చోట్ల భూములు సర్వే చేయాల్సివస్తే అన్నింటికీ చలానా కట్టడం అంటే రైతులకు పెను భారం అవుతుంది. కనుక రైతులు వద్ద ఉన్న ఆధారాలు, రెవిన్యూ రికార్డులు పరిశీలించి,ఏరియాలో ఉన్న రైతుల సమక్షంలో కొలిచి సబ్ డివిజన్ చేసి పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న వీరాంజనేయులు, రాంబాబు, శేషయ్య, కోలాలపూడి సర్పంచ్ మోరపాకుల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ దేవస్థానం హుండీ ఆదాయం రూ.23,45,461లు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానమునకు భక్తులు సమర్పించిన హుండీలు లెక్కించగా 23,45,461 లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధి కారి బి.రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఒంగోలు దేవాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్ వేణుగోపాల రావు పర్యవేక్షణలో 119 రోజులుకు సంబంధించి భక్తులు సమర్పించిన హుండీలను లెక్కించగా 23,45,461 లక్షల రూపాయల ఆదాయము దేవస్థానానికి వచ్చినట్లు ఈవో రమేష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో కరూర్ వైశ్య బ్యాంక్ మేనేజర్, దేవాలయ అర్చకులు, దేవాలయ సిబ్బంది, సేవా సంఘం వారు పాల్గొన్నట్లు రమేష్ బాబు తెలిపారు.

## స్పార్క్ బహుమతులను పొందిన ఎస్బి ఎన్ఆర్ఎం విద్యార్థులు



కొమరోలు, మేజర్‌న్యూస్: రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ హ్యాండ్ రైటింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో కొమరోలు మండలానికి చెందిన ఎస్బి ఎన్ఆర్ఎమ్ విద్యార్థులు ప్రతిభను కనపరిచి స్పార్క్ బహుమతులను పొంది మన రెండు తెలుగు రాష్ట్రాలలో కొమరోలుకు ప్రత్యేక ఘనతను తీసుకురావడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ రేవతి తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించగా తమ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న భార్గవ్ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలువగా యాస్మిన్, వర్షిత, సాత్విక, ముస్కాన్, మానస ప్రత్యేక స్థానాలను సాధించగా, మరో 12 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమ తులు పొంది పాఠశాలకు మండలానికి రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ హ్యాండ్ రైటింగ్ రాయగలిగిన విద్యార్థులుగా మంచి పేరు తీసుకురావడం జరిగిది. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఏరువ రేవతి హ్యాండ్ రైటింగ్ నిపుణులు మల్లీశ్వరి రెడ్డి విద్యార్థులకు షీల్డను బహుకరించి అభినందించడం జరిగింది. పాఠశాల యాజమాన్యం బంధుగుల సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, సిబ్బంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# జీవనోపాధుల రుణ ప్రణాళికపై శిక్షణ తరగతులు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రలోని శ్రీ శక్తి భవనములో వెలుగు ఏపీఎం పి.రమేష్ బాబు ఆధ్వర్యంలో వివోఏలకు, ఎన్యూమరెటర్స్‌కు స్వయం సహాయక పొదుపు సంఘ గ్రూపు సభ్యుల జీవనోపాదుల ఋణ ప్రణాళికపై మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం పి.రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గాను ఈ జీవనోపాదుల రుణ ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందన్నారు. 2025- 26 సంవత్సరం మొత్తానికి ఎటువంటి అవసరాలు ఉన్నవి, వాటికి ఎంత మొత్తము లోనూ అవసరము ఉన్నది, అనే విషయాలు ఋణ ప్రణాళిక యాప్ ద్వారా సేకరించి. ఈ వివరాలు అన్నీ



డిర్ డిఏ, సెర్ప్ వారికి ఆన్లైన్ ద్వారా తెలియచేయడం జరుగుతుందన్నారు. మండలంలోని స్వయం సహాయక పొదుపు సంఘ సభ్యులు అందరూ వివోఏలకి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యల్‌షా నాగభూషణం, శ్రీనిధి, మేనేజర్ సులోచన, మండల సమైక్య అధ్యక్షురాలు కె.రంగరత్తమ్మ, అకౌంటెంట్ శ్రీదేవి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తల్లత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారుల పనితీరు సమస్యల గురించి మాట్లాడుతూ ప్రతి మూడు నెలల ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం అధికారులే సగం మంది డుమ్మా కొట్టడం పనితీరు బాగాలేదన్నారు. గత మూడు నెలలు జరిగిన సమావేశంలో సమస్యలు ఏమైనా పరిష్కారం చేశారా అని



ఎంపీపీ ఆరా తీయగా అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో పద్ధతులు మార్చుకోవా లన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. విద్యుత్ శాఖ అధికారి, ఇరిగేషన్ అధికారి, మృత్యు శాఖ అధికారి, రవాణా శాఖ, బీసీ హాస్టల్ శాఖ, రెవెన్యూ శాఖ, హెల్త్ శాఖ అధికారులు దుమ్మ కొట్టడం వారిపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొ న్నారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో కదిరి పార్థసారథి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పవిత్ర రంజాన్ మాసం ఉపవసాల సందర్భంగా గురువారం రాత్రి మండలంలోని కోవిలంపాడు గ్రామంలో సర్పంచ్ షేక్ ఖాదరబీ బుజ్జి ఆధ్వర్యంలో మసీదు వద్ద జరిగిన ఇఫ్తార్ విందు వేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీఏకరస్పాండెంట్ కదిరిపార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్థసారధి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం అభినందనీయమని అదేవిధంగా పవిత్ర రంజాన్ మతసామరస్యానికి ప్రతీక అని తెలిపి ముస్లిం సోదరులకు ముందస్తు పవిత్ర రం



జాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరి పార్థసారధి, షేక్ బుజ్జి బ్రదర్స్(సర్పంచ్) వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, యన్.నారాయణ, ఇ.మాధవరావు, ముడియాల గోపి, సత్తార్, నరేష్, సురేష్, స్థానిక ముస్లిం సోదరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

మార్కాపురం, మేజర్‌న్యూస్: సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ మార్కాపురం పట్టణంలోని ఎలక్ట్రికల్ డిఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి. సోమయ్య మాట్లాడుతూ ట్రూ అప్, సర్ చార్జీ వంటి సద్దుబాటు చార్జీలంటూ ప్రజలపై భారాలు మోపడాన్ని ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఎటువంటి చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని ఆయన అన్నారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల బాదుడు కార్యక్రమాన్ని మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదాని గ్రూప్‌తో చేసుకున్న సెకీ ఒప్పందాలను రద్దు చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ




పంపుసెట్లకు ఇండ్లకు స్మార్ట్ మీటర్లను బిగించడం ఎవరి ప్రయోజనం కోసమని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పి.రూబెన్, కాశయ్య, నన్నేసా, జవాజి రాజు, ఏనుగుల సురేష్, చెన్నకేశవులు, షేక్ నబి రామయ్య, మండల నాయకులు జె.నాగరాజు, తిరుపతయ్య, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో శక్తి యాప్‌పై అవగాహన

మార్కాపురం, మేజర్‌న్యూస్: మహిళా భద్రతను మెరుగుపరిచేందుకు కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణ రెడ్డి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ డా.ఎం.రాజా మోహన్ రావు, దేవరాజుగట్టు సబ్-ఇన్స్పెక్టర్ పి.అనిల్ కుమార్ హాజరై, విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. డా.ఎం.రాజా మోహన్ రావు మాట్లాడుతూ, శక్తి యాప్ మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.



పెద్దారవీడు సబ్ ఇన్స్పెక్టర్ పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు తమ భద్రతకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ విభాగం ఎల్లప్పుడూ సహాయపడేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. శక్తి యాప్ ద్వారా అత్యవసర సహాయం అందించేందుకు పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.వీ.అనిల్ కుమార్, డా.వి.కృష్ణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో ముస్లింల నిరసన

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్ట్ పిలుపు మేరకు వక్ఫ బోర్డ్ పై కేంద్ర ప్రభుత్వం తెస్తున్న వక్ఫ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని వ్యతిరేకించాలని కోరుతూ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలో జామియా మస్జీద్, మస్జిద్ ఎ అమన్ (ఛోటి మస్జిద్)లలో జుమా నమాజ్ అనంతరం ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లింల సంస్థలలో ఇతర మతస్తుల జోక్యం, వక్ఫ్ బోర్డు స్థలాలపై జిల్లా కలెక్టర్‌లకు జోక్యం తదితర సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా మాలపాటి వెంకటరెడ్డి నియామకం



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మాలపాటి వెంకట రెడ్డి నియమిస్తూ ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నాకు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా అవకాశం కల్పించినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు అభినందనలు తెలిపారు.

## రేపల్లె - హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్‌కు సూపర్ లగ్జరీ బస్సులు

**- రేపల్లె డిపో మేనేజర్ సునీల్‌కుమార్**



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె ఆర్టీసీ డిపో నుండి హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్. వరకు నడుపుతున్న ఇంద్ర సూపర్ లగ్జరీ బస్సులను ప్రయాణికులు వినియోగించుకుని ఆర్టీసీని ఆదరించాలని రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖవాసి సునీల్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె డిపో నుండి హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్ కు వయా . వెల్లటూరు - తెనాలి విజయవాడ నడుస్తున్న ఇంద్ర. సూపర్ లగ్జరీ బస్సులను నియోజవర్గ కేంద్రమైన వేమూరు, నందు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు స్టాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదేవిధంగా. రేపల్లె నుండి నగరం - చెరుకుపల్లి తెనాలి మీదుగా బిహెచ్‌ఎల్ కు నడుపుతున్న సూపర్ లగ్జరీ సర్వీసులను మండల కేంద్రమైన అమృతలూరు లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు స్టాప్ ఏర్పాటు చేయడం జరిగిందని కావున వేమూరు, అమృతలూరు గ్రామాల ప్రజలు సూపర్ లగ్జరీ ఇంద్ర హైదరాబాద్ బిహెచ్‌ఎల్ సర్వీసులను వినియోగించుకుని ఆర్టీసీని ఆదరించవలసిందిగా ఆయన తెలిపారు . ప్రయాణికులు ఆన్లైన్ ద్వారా గాని, సమీప బస్ స్టేషన్ లో గాని లేదా సమీప అదీకృత ఏపీఎస్ఆర్టీసీ. ఏజెంట్ల వద్ద రిజర్వేషన్ టికెట్టు రిజర్వ్ చేసుకోవచ్చని డిపో మేనేజర్ తెలిపారు.

## పొగాకు వేలంలో 467 బేళ్లు అమ్మకం

కొండపి, మేజర్‌న్యూస్: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం కేంద్రం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ శుక్రవారం నిర్వహించిన పొగాకు వేలంలో కేజీ పొగాకు అత్యల్ప ధర రూ.250లు పలికింది. వేలం కేంద్రం పరిధిలోని పచ్చవ, చిన్న వెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాలు చెందిన పొగాకు రైతులు 558 పొగాకు బేళ్లు వేలానికి తీసుకొచ్చుకున్నారు. 467 పొగాకు బేళ్ళు అమ్ముడు అయ్యాయి. అత్యధిక ధర కేజీ రూ.258లు పలకగా అత్యల్ప ధర కేజి రూ.250లు పలికింది. వివిధ కారణాలతో 90 బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు.



## ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు సత్కారం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో చివరి శుక్రవారంను పవిత్రంగా భావిస్తారు. అయితే ఈ సందర్భంగా శుక్రవారం సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ను కలిశారు. అనంతరం ముస్లింలు ఇస్లామిక్ మత ప్రవక్త మహమ్మద్ పుట్టిన ప్రదేశం మక్కా నుంచి తెచ్చిన జమ్-జమ్ నీటిని, ఖర్జూరాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో షేక్ జిలాని, ముస్లిం యూత్ అధ్యక్షులు రఫీ, అహమ్మద్ బాషా, అబుసలే, అమానుల్లా, కరీం, సాదిక్, నజీర్ పాల్గొన్నారు.

## నేర ప్రవర్తన కలిగిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ



పొదిలి, మేజర్‌న్యూస్: నేర ప్రవర్తన కలిగిన పట్టణంలోని వ్యక్తులకు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వివేమన కౌన్సిలింగ్ నిర్వహించారు. నేర ప్రవర్తన కలిగిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేర ప్రవచనం కలిగిన వారు భవిష్యత్తులో ఎలాంటి నేరాలు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం వారి వేలిముద్రలను తీసుకొని డేటాబేస్‌లో నిక్షిప్తం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మలేరియా నివారణకు చర్యలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోని రామతీర్థం గ్రామంలో మలేరియా నివారణకు ముందస్తు చర్యలలో భాగంగా ఆల్ఫా సైఫెమిత్రిన్ పౌడర్ ను ఫోకల్ స్ప్రే ను జిల్లా మలేరియా అధికారి ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ (సిహెచ్‌ఓ) సిహెచ్.మాధవరావు, సబ్ యూనిట్ అధికారి పి శ్రీనివాసులు, ఎంఎల్‌హెచ్‌పి షాలెం, అష, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఫీల్డ్ వర్కర్ సుధాకర్, ప్రసాద్ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు చందలూరు విద్యార్థి



దర్శి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలు ఈ నెల 29 నుండి 31 వరకు పాండిచ్చేరిలో జరగనున్నాయి. ఆ పోటీలకు చందలూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మాగులూరి ప్రవీణ్ ఎంపిక అయ్యారు. ప్రవీణ్ హెచ్‌యం జి.గురు ప్రసాద్, పిడి సోము అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# చీమకుర్తి విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం నిరసన ప్రదర్శన

**విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే 15,450 కోట్ల విద్యుత్ బారాలు**




చీమకుర్తి, మేజర్‌న్యూస్: ట్రూ అప్,సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంహారించుకోవాలని, సెకి ఒప్పందం రద్దు చేయాలని,టైమ్ ఆఫ్ డే విధానం రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో చీమకుర్తి విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం పల్లా పల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పి.వెంకట్రావు, పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారులపై 15,450కోట్లు విద్యుత్ బారాలు మోపుతా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్తు ప్రైవేటీకరణలో భాగంగా, స్మార్ట్ మీటర్లు అమర్చే కాంట్రాక్ట్ అదాని కంపెనీకి కట్టబెట్టారని విమర్శించారు. విద్యుత్తు బారాలతో చిన్న వ్యాపారులు, కుంగి పోతా ఉన్నారని,కొన్ని పరిశ్రమలు మూతబడి ఉపాధి పోతుంది. అభివృద్ధి కుంటుపడుతున్నది అన్నారు. వైసీపీ ప్రభుత్వం పోయి టీడీపీ జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన విద్యుత్ బారాలు ఆగలేదు ఇంకా పెరుగుతా ఉన్నాయి. టైం ఆఫ్ డే లాంటి కొత్త పద్ధతి లో వడ్డన మొదలయ్యాయని అందుకని ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, సెకి ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శ్రీను, శీలం ఆదినారాయణ,సిహెచ్ కొండయ్య,పి ఓబుల్ రెడ్డి, కంకణా వెంకటేశ్వర్లు, శంకరు,శ్రీను, శేకర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఈకెవైసిపై అవగాహన కల్పించాలి: తహసీల్దార్



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం రైతులకు వ్యవసాయ పథకాల మంజూరుకు సంభందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ అదేవిధంగా రేషన్ లబ్ధిదారుల బయోమెట్రిక్ ఈకెవైసి మీద వీఆర్వోలు ప్రత్యేకదృష్టి పెట్టి గ్రామాల్లో రైతులకు రేషన్ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి అన్నారు.

శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, తహశీల్దార్ మంజునాథరెడ్డి విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులకు భూములకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఆవశ్యకతను వివరించి సచివాలయ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకునేలా రైతులకు వీఆర్వోలు సూచించాలని అన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం బయోమెట్రిక్ ఈకెవైసి తుడిగడువు ఈనెల 31వతేది వరకు ఇచ్చినట్లు రేషన్ డీలర్లు తమపరిధిలోని లబ్ధి దారులకు వివరించి ఈకెవైసి చేసుకునేలా వీఆర్వోలు చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో అధికారులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ముస్లిం వక్స్ బోర్డ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లింల మౌన ర్యాలీ



పొదిలి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముస్లిం వక్స్ బోర్డ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ శుక్రవారం పట్టణంలో ముస్లిం సోదరులు మౌన నిర్వహించారు. పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు స్థానిక పెద్ద మసీదు వద్ద నుండి పాత బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు మౌన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడుతూ వక్స్‌బోర్డ్ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ బిల్లును ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం చేరుకుని ఆర్ ఐ నరసింహారావుకు వినత పత్రం అందజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ చరిత్ర నేటి యువతకు ఆదర్శం: ఎస్ఎఫ్ఐ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ చీమకుర్తి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళీలు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి మాట్లాడుతూ భగత్‌సింగ్ గురించి ఎందుకు మనం ఇన్ని సంవత్సరాలుగా భగత్ సింగ్ మరణించి 94 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ తన వర్ధంతి సందర్భంగా ఆయన గురించి మాట్లాడారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు ఆంజనేయులు గారు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని చెప్పారు విద్యార్థులు కూడా దేశ రాజకీయాల పట్ల దేశంలో జరుగుతున్న దోపిడి పట్ల అవగాహన ఉండాలని విద్యార్థులు కూడా పోరాటాల్లో చురుగ్గా ఉండాలని మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ చీమకుర్తి మండల అధ్యక్షుడు దేవరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం గౌతమీ డిగ్రీ కాలేజ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరాస్వామి, డివైఎఫ్ఐమాజీ మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాద్, ప్రేమ్, మని కాలేజీ స్టాఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరేడులో ఇండోసోల్ ప్రాజెక్ట్

ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని కరేడులో ఇండోసోల్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.గుడ్లూరు మండలంలోని చేవూరులో ఈ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.అక్కడ భవన నిర్మాణ పనులు కూడా ప్రారంభమైనాయి.అయితే రామాయపట్నం ఓడ రేవు పరిసర ప్రాంతాలైన చేవూరు,రావూరు తదితర గ్రామాలు చమురు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు తమకు కావాలని భారత పెట్రోలియం కార్పొరేషన్ పట్టు పట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇండోసోల్ ప్రాజెక్టును కరేడుకు మార్చింది దశలవారీగా 69 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే ఇండోసోల్ సోలార్ పివీ మాడ్యుల పరి శ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 8484 ఎకరాలను కరేడులో కేటాయించింది.భూముల తోపాటు కరేడు చెరువును వినియోగించుకోవటానికి కూడా ఇండోసోల్ ప్రాజెక్ట్ ప్రభుత్వ అనుమతినిచ్చింది కరేడు తోపాటు ఉత్తరం వైపున పొరుగునే ఉన్న సింగరాయకొండ మండలంలోని బింగినపల్లి గ్రామంలోనూ అవసరాన్ని బట్టి భూసేకరణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కరేడు,బింగినపల్లి మధ్య ఉన్న మన్నేరుపై ఇండోసోల్ కంపెనీ అవసరాలను బట్టి జెట్టిలు నిర్మిస్తుంది.కరేడు పంచాయతీలోని అటవీ భూములు కూడా ఇండోసోల్ ప్రాజెక్టుకు కేటాయించారు వివిధ అటవీ శాఖల కింద కరేడులో సుమారు 1200 ఎకరాల భూమి ఉంది. ఈ భూములకు ఎకరానికి సంవత్సరా నికి 31 వేల రూపాయల వంతెన ఇండోసోల్ ప్రాజెక్ట్ కౌలును చెల్లిస్తుంది. ఏడాదికి 5 శాతం వంతున కౌలు ధరలు పెంచుతారు.

## భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడాలి



మర్రిపూడి, మేజర్‌న్యూస్: భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులు ఎరువులు వాడాలని దర్శి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు కె అర్జున్ నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన రైతులకు భూసార పరీక్షల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా లోపాలను గుర్తించి రసాయనిక ఎరువులు వాడాలని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ వచ్చిరొట్ట ఎరువులు పొలంలో వేసి కలియ దున్నితే భూసారం పెరుగుతుందన్నారు. రైతులు మండలంలో ఏర్పాటుచేసిన కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు మేజర్‌న్యూస్: నంద్యాల ఇండస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు షేక్ మహబూబ్ భాషా ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పరామర్శించారు. తన ఆరోగ్య పరిస్థితిని గురించి సంబంధిత వైద్యుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. వారితో పాటు దప్పిలి రంగారెడ్డి, పలువురు నాయకులు పరామర్శించారు.



## వేనూతల కాటంరాజు, గంగభవాని తిరునాళ్లకు భారీ బందోబస్తు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండంచర్ల గ్రామం సమీపంలోని వెలసి ఉన్న శ్రీ వేనూతల కాటమరాజు గంగ భవాని స్వామీ తిరునాళ్లు 29వ తేదీ జరుగుతున్నందున, ఈ తిరుణాలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 వేల మంది పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, మార్కాపురం డిఎస్పి యు నాగరాజు పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకొనుటకు గాను శుక్రవారం వేనూతల కాటంరాజు గుడిని సందర్శించి తిరునాళ్లు నిర్వహించే కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. డిఎస్పి తిరునాళ్లకు వచ్చే భక్తులకు పలు సూచనలు చేశారు. తిరునాళ్ల అటవీ ప్రాంతంలో జరుగుతున్నందున మహిళలు ఎవరూ కూడా ఒంటరిగా రావద్దని, దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ఒంటిపై ఆభరణాలు వీలైనంత వరకు పెట్టుకోకుండా రావాలని చిన్నపిల్లలతో వచ్చే తల్లిదండ్రులు ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, దొంగతనాలు అరికట్టేందుకు మఫ్టీలో పోలీసు వారు ఉంటారని గుడి ప్రాంతంలో పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశామని, ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

మార్కాపురం డి.ఎస్.పి యు.నాగరాజు



## బాలినేని సమక్షంలో పివి రెడ్డి జనసేన తీర్థం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఒంగోలుకు చెందిన ప్రముఖ న్యాయవాది పివి రెడ్డి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి, జనసేన నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. హైదరాబాదులోని బాలినేని శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో పీవీ రెడ్డి వైసీపీ ఒంగోలు పట్టణ లీగల్ సెల్‌కు రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. జడ బాల నాగేంద్ర సంకల్పంతో జనసేన పార్టీకి లోనికి చేరే మన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ ముందుకు వెళుతుందని పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తించుకుని ప్రభుత్వానికి ఇచ్చే అండదండలు మెచ్చి ఈ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కండువాతో బాలినేని ఆయనను పార్టీలోనికి ఆహ్వానించారు.

## మక్కెన థామస్ 74వ సారి రక్తదానం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ 74వ సారి రక్తదానం చేశారు. ఒంగోలులోని జీజీహెచ్ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్‌కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తం ఇచ్చారు. రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమేనని అన్నారు. ఆరోగ్యంగా ఉన్నంత వరకు తాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేస్తామన్నారు. యువత కూడా ఆలోచన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బృందం మక్కెన థామస్‌కు సర్టిఫికేట్, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

## ఏప్రిల్ 3 నుంచి 10వ తరగతి మూల్యాంకనం

### పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె.శివకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి మూల్యాంకరనం ఏప్రిల్ 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నగరంలోని ఎంఎం స్కూల్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కె. శివకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయనను కలిసిన సూర్య విలేకరితో మాట్లాడుతు మూల్యాంకనానికి 150మంది చీఫ్ ఎగ్జామినర్లు, 600 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 300 మంది స్పెషల్ అసిస్టెంట్లు అవసరం అవుతారన్నారు. ఒక్కొక్క గ్రూపులో 9మంది ఉంటారని వారిలో ఒక సిఈ, ఆరుగురు ఏ ఈ లు, ఇద్దరు స్పెషల్ అసిస్టెంట్లు చొప్పున 9 మంది ఉంటారన్నారు. దాదాపు 1,90,000 జవాబు పత్రాలు వచ్చాయన్నారు. 60 సంవత్సరాలు దాటిన ఉపాధ్యాయులను మూల్యాంకన డ్యూటీలు వేయలేదనీ, గుండె సంబంధిత క్యాన్సర్ వ్యాధులు ప్రత్యేక అవసరాలు ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. మూల్యాంకనం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని, ఉపాధ్యాయులకు క్యాంటీన్ వసతి ఏర్పాటు చేశామన్నారు. ఉపాధ్యాయులందరూ సాయంత్రం ఐదు గంటల వరకు ఉండాలన్నారు. జీవశాస్త్రనికి సంబంధించిన జవాబు పత్రాలు ఎక్కువ వచ్చినట్లు తెలిసింది అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఇంటర్మీడియట్‌కు 15,000 జవాబు పత్రాలు వచ్చినట్లు తెలిపారు.



## యల్లేష్ యాదవ్‌కు నంది అవార్డు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నంది అవార్డు అందుకున్న గుమ్మా పద్మజా యల్లేష్ యాదవ్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ చైర్మన్ శిరీష రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. జాతీయ ప్రతిభా పురస్కారాలు-2025లో భాగంగా ప్రకాశం జిల్లా దోర్నాలకు చెందిన ధీరజ్ శ్రీకృష్ణ ఫౌండేషన్ పేద చెంచు గిరిజనులకు అనేక మంది పేద ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండర్స్ గుమ్మా పద్మజ యల్లేష్ యాదవ్‌కు బంగారు నంది అవార్డుని బహుకరించారు. సినీ నటులు బాబు మోహన్, యాక్టర్ సూర్యలు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై వారికి ఈ అవార్డుతో పాటు గోల్డ్ మెడల్ అందజేసి ఘనంగా సన్మానించారు.

## విద్యుత్ ఎస్ఈని కలసిన మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయంలో విద్యుత్‌శాఖ ఎస్ఈ కట్ట వెంకటేశ్వరరావును మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. .రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని పట్టణంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని వినతి పత్రం అందచేయగా ఆయన సానుకూలంగా స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎస్ఈ తెలిపారు. పట్టణంలో ఎక్కడైతే లోఓల్టేజీ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ డిఈ ఉమాకాంత్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో విజేతకు అభినందన



పంగులూరు, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ కోకో టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచి. సర్వేయర్ పాలపర్తి రవి రజిత పథకం సాధించడం అభినందనీయమని మండల తాసిల్దార్ సింగారావు అన్నారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ కల్చలర్, స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ఈనెల నిర్వహించిన 21 నుండి 24 వరకు నిర్వహించిన జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో టోర్నమెంట్లో జే పంగులూరు మండలం ముప్పవరం గ్రామ సచివాలయం నందు గ్రామ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న పాలపర్తి రవి బాబు,ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ ఖోఖో పురుషుల జట్టులో ప్రాతినిధ్యం వహించడం తో పాటు. ఆంధ్రప్రదేశ్ టీంకు రజిత పతకం సాధించాడు. శుక్రవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో పాలపర్తి రవిని శాలువా లతో సన్మానించారు. రవి ప్రతిభకు జే పంగులూరు మండల తహసీల్దారు పి. శింగారావు , మండల సర్వేయర్ బి సి హెచ్ సురేష్‌బాబు, డిప్యూటీ తాసిల్దార్, సీనియర్ సహాయకులు, ఆర్ఐ మండల రెవెన్యూ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

## వైసిపి రాష్ట్ర మేధో వేదిక ప్రధాన కార్యదర్శిగా రొండా అంజిరెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధో వేదిక ప్రధాన కార్యదర్శిగా ఒంగోలు నగరానికి చెందిన రొండా అంజిరెడ్డి నియమితులై య్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి నియామక ప్రకటన వెలువడింది. దీంతో అంజిరెడ్డికి పార్టీ శ్రేణులు, మిత్ర బృందం అభినందనలు తెలియజేశారు. నాడు వైఎస్ఆర్ నుండి నేడు వైఎస్ జగన్ వరకు వారి వెంటే ఉండి పార్టీకి నమ్మిన బట్టుగా పని చేస్తున్న రొండా అంజిరెడ్డికి రాష్ట్ర స్థాయిలో పదవి రావడంపై పార్టీ క్యాడర్, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. రొండాకి అభినందనలు తెలియజేశారు.

## ప్రతి గ్రామంలో పసుపు జెండా ఎగరాలి: తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 23 పంచాయతీలలో పసుపు షర్టు ధరించి జెండా ఆవిష్కరణలో చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రంజాన్ తోఫా పంపిణీ



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: జమాయతే ఇస్లామ్ హింద్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇస్లాంపేట మసీదులో 35 మంది పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులతో పాటు ఫిత్ర, జకాత్ లాంటి బట్టలు ఇవ్వడం జరిగింది. జమాయతే ఇస్లామీ హింద్ మండల కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇస్లాంపేట మసీదులో ఇలాంటి కార్యక్రమములు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# మామిడి తోటల యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జీడిమామిడి పరిశోధన స్థానంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం బాపట్ల ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి, జీడి మామిడిలో మేలైన యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఉద్యాన అధికారి పి జెన్నెమ్మ, జిల్లా సూక్ష్మ సేద్యపు అధికారి బి.వి. రమణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ బాపట్ల జిల్లాలో వేటపాలెం, చిన్నగంజాం, కడవకుదురు, పందిళ్ళపల్లి, కర్లపాలెం మొదలగు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మామిడి, జీడి మామిడి పంటలను సాగు చేస్తున్నారని తెలియజేశారు. వీటిలో అధిక
ఉత్పత్తికి, నాణ్యమైన పంటను పండించడానికి తెగుళ్ల, చీడ పీడలు యాజమాన్యాన్ని చేపట్టాలి కావలసిన మెలకువలను ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తెలియజేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిందని కొనియాడారు. బాపట్ల జీడి మామిడి పరిశోధనా స్థానం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కే ఉమామహేశ్వరరావు మామిడి పంటలో ఈ తరుణంలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల్ని తెలియజేశారు. వాటిలో ముఖ్యమైనవి పంట కోత దశలో తీసుకోవాల్సినటువంటి



జాగ్రత్త చర్యలు అనగా పంట కోత పరికరాలు ఉపయోగించి మామిడి కాయలు కోయాలని కోసిన తర్వాత వాటిని ప్లాస్టిక్ క్రేట్స్ లో మాత్రమే ఉంచి నీడన ఉంచాలని తెలియజేశారు. తరువాత నీటితో కాయలను శుభ్రపరిచి, కాయలనుతిరగతిప్పి కాయలను తిరగ దీప్తి ఉంచిన కాయలను ఎక్కువ రోజులు ప్యాకింగ్ ఉంచుకొనిఈ నిలువ ఉంచుకొని ప్యాకింగ్ చేసుకొని దూర ప్రాంతాలకు ఎగుమతి చేసుకునే అవకాశం
ఉందని తెలియజేశారు. అదేవిధంగా చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు అనగా పంట కోసే దశలో జీడిగింజలను సేకరించడం, ఎండబెట్టే విధానము ఎండబెట్టిన తర్వాతడ్రైవర్ చేసే విధానము తెలియజేశారు. కీటక శాస్త్ర నిపుణులు డాక్టర్ జి స్రవంతి మామిడిలో ఈ దశలో ముఖ్యంగా పండు ఈగ, టెంక పురుగునివారణ గురించి యాజమాన్య చర్యలు తెలియజేశారు. పండు ఈగ నివారణకు లింగాకర్షగక బుట్టలను ఎకరాకు 4-6 బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు. డాక్టర్ఆర్ బాల మురళీధర నాయక్ మాట్లాడుతూ బాపట జిల్లాలో మిరప లో తామర పురుగులనివారణకు చేపట్టవలసిన యాజమాన్య చర్యలు అనగా వేప నూనె పదివేల పిపిఎం ఒకమిల్లీమీటర్ కలిపి పిచకారి చేయాలని దీనికన్నా ముందుగా మిరపలో విరివిగా 200 కేజీలవేప పిండిని అప్లై చేసిన తామర పురుగుల యొక్క పిల్ల పురుగుల దశలను నివారించవచ్చని తెలియజేశారు. ఏం ఐ ఓ బి వి రమణ మాట్లాడుతూ జిల్లాలో డ్రిప్, స్ప్రింక్లర్లకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా సబ్సిడీ అందిస్తుందని ఆ సబ్సిడీని రైతులందరూ సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు. ఏపీ సీఎన్ ఎఫ్ డిపిఎం వాణిశ్రీ ప్రకృతి సేద్యంలో పండించుకుంటున్న మామిడి కి పూత ఖాతా సమయంలో చేపట్టవలసిన యాజమాన్య చర్యలను తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, హెచ్ ఓ లు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నారాయణ చార్యులు జయంతి

బాపట్ల, మేజర్‌న్యూస్: శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు అని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్. వినోద కొనియాడారు. బాపట్ల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో శుక్రవారం పుట్టపర్తి నారాయణా చార్యులు జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. వినోద మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణా చార్యులు అనేక భాషల్లో పండితులు. అతను విద్వాన్ పరీక్షలు వ్రాసేటప్పుడు తాను చిన్నతనంలో వ్రాసిన పెనుగొండ లక్ష్మి అనే కావ్యాన్నే చదివి పరీక్ష వ్రాయవలసి రావడం ఒక కమనీయ ఘట్టం. చమత్కారమేమిటంటే ఆ పరీక్షలో అతను ఉత్తీర్ణుడు కాలేకపోయాడు. దానికి కారణం రెండు మార్కుల ప్రశ్నను ముందుగా మొదలు పెట్టి ఆ ఒక్క సమాధానమే 40 పేజీలు వ్రాస్తూ ఉండిపోవడంతో సమ యం అయిపోవడం. తెలుగులో అతను వ్రాసిన శివతా ండవం అతనుకు ఎనలేని కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టింది. హృషీకేశ్ లో



అతను పాండిత్యాన్ని పరీక్షించిన శివానంద సరస్వతి అతనుకు సరస్వతీపుత్ర బిరుదు నిచ్చారు. భారత ప్రభుత్వం అతనుకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చింది. నారాయణాచార్యులు అహంభావిగా కనిపించే ఆత్మాభి మాని అని, ఆత్మాభిమానం గురించి విద్యార్థిని విద్యార్థు లు పుట్టపర్తి నారాయణాచార్యులుని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కళాశాల ఓ ఎస్ ఎ ఇన్‌చార్జి డాక్టర్ బ్లేస్సి సాగర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, వై అరుణ కుమారి, టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ సునీత, డాక్టర్ దిలీప్ సేన్, నూకరత్నం, లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ ఫణీంద్ర కుమార్ తదితర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలను బలోపేతం చేయాలి: ఎపియం

సిఎస్ పురం,మేజర్ న్యూస్,,మండలంలో స్వయం సహాయక సంఘాల గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు అదేవిధంగా ప్రతి వి.ఓ నుండి నియమించిన ఎన్యుమరేటర్స్ సభ్యులు పొదుపు సంఘాల బలోపేతానికి కృషిచేయాలని వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణ అన్నారు.శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంభందించి ఋణ, జీవనోపాధులపై ప్రణాళికల గురించి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు ఇటీవల శిక్షణ పొందిన సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎపియం మాట్లాడుతూ గతంలో తమగ్రామ పరిధిలో తీసుకున్న ఋణాలు చెల్లించిన వివరాలు నూతనంగా ఈఆర్థిక సంవత్సరానికి అవసరమైన నిధులు మంజూరు అదేవిధంగా ఋణాలు అవసరమున్న గ్రూపులు తదితర వివరాలు గురించి అడిగి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసుకుని పొదుపు సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి



కృషిచేయాలని అన్నారు.ఈసందర్భంగా ఇటీవల శిక్షణ పొందిన ఎన్యుమరేటర్లు ఏప్రిల్ 1వతేది నుండి 7వతేది వరకు తమగ్రామాల్లో సర్వే నిర్వహించి మండలంలోని 905 పొదుపు సంఘాలకు ఋణప్రణాళికలు తయారు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు యం.నారాయణమ్మ, టి.కాశయ్య,డి.సుబ్రహ్మణ్యం,సిబ్బంది, గ్రామైఖ్య సంఘ ప్రతినిధులు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు వద్దు - చదువే ముద్దు

బల్లికురవ, మేజర్‌న్యూస్: చిన్న వయస్సులో బాల్య వివాహాలు చేసుకుని కష్టాల పాలుకాకుండా ఉండాలని యమ్‌వి ఫౌడేషన్ వారు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కొణిదెన జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూల్ హెచ్‌యమ్, యమ్‌వి ఫౌడేషన్ వారు మాట్లాడారు. వివాహం చేసుకోవాలంటే కొన్ని అర్హతలు, అవగాహన కలిగి ఉండాలన్నారు. 21 సంవత్సరాల్లోపు వివాహాలు చేసుకుంటే దుష్పరిణామాలు ఎదురవుతాయన్నారు. చదువుతున్న సమయంలో కొందరు విద్యార్థినీ, విద్యార్థులు ప్రేమ పేరిట జీవితాలు బుగ్గిపాలు చేసుకోవద్దని అనవసరపు ఆకర్షణలకు గురి కాకుండా పూర్తీ మెచ్యూరిటీ వచ్చిన తర్వాత తమ కాళ్లపై తాము నిలవగలమనే నమ్మకం కలిగిన తర్వాత వివాహాలు చేసుకుంటే వారి జీవితాలు చాలా బాగుంటాయన్నారు. ఆకర్షణకు గురై,అనాలోచితంగా ఎలాంటి పరిణితి లేకుండా వివాహాలు చేసుకుంటే వారు జీవిత కాలం బాధపడాల్సి వస్తుందన్నారు. చిన్న వయస్సులోనే ప్రేమ, పెళ్లి అన్న ఆలోచనలు చేయకుండా చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు విదార్థులకు పిలుపునిచ్చారు.

## పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని మండల సిపిఎం నాయకులు శుక్రవారం టంగుటూరులోని ట్రంకు రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని చెప్పిన కూటమి నాయకులు అధికారం రాగానే ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో కరెంటు చార్జీలు పెంచి ప్రజల మీద భారం వేయడం దుర్మార్గం అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు గృహాలకు డిజిటల్ మీటర్లు బిగించడం ఎవరికోసమో కూటం ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. 200 యూనిట్స్ లోపు వాడుకునే దళిత, గిరిజన ప్రజలు ముందుగానే బిల్లులు కట్టవలసిన ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.రాము, వి.మోజెస్, టీ.రామ్మూర్తి, ఎం.యానాది, జి.సాల్మన్, టి.నారాయణ రావు, ఎస్కే శ్రీను, సోమయ్య, మీరాస్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత సమన్వయ పరిశోధన పథకం-నాగపూర్ సౌజన్యంతో ప్రకాశం జిల్లా దోర్నాల మండల పరిధిలోని గిరిజన రైతులకు ప్రత్తి పంటపై అవగాహన సదస్సు, కార్యక్రమాన్ని డాక్టర్ పి.రాజమణి, ప్రధాన శాస్త్రవేత్త, గుంటూరు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సాగు రైతుకు లాభదాయకంగా మారాలి అంటే రైతులు తప్పనిసరిగా సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. రైతులు ఒక రసాయన మందుల పిచికారిపై ఆధారపడకుండా సమగ్ర యాజమాన్య పద్ధతులను ఎంపికా చేసుకోవాలని, తద్వారా రైతుకు ప్రత్తి సాగులో ఖర్చులు తగ్గి, లాభదాయకంగా మారటానికి అవకాశముంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ యల్.రాజేష్ చౌదరి, డాక్టర్ టి.వెంకటేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## వైద్యశాల ఆవరణను శుభ్రపరిచిన ఎన్.సి.సి విద్యార్థులు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి సేవా కార్యక్రమాల్లో ముందుండి సమాజంలో శుభ్రత పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ పరిసర ప్రాంతాలను ఏబీఆర్ కళాశాల ఎన్ సి సి విద్యార్థులు పిచ్చి మొక్కలను పీకి శుభ్రపరిచారు ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను నిత్యం శుభ్రపరచుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్యాలు పాలు కాకుండా మంచి ఆరోగ్యం వస్తుందని అంతేకాకుండా దోమల నివారణ జరుగుతుందన్నారు.స్వచ్ఛత హీ సేవా అంటూ విద్యార్థి దశలో ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొనటం చాలా మంచి విషయమని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ కేర్ టేకర్ కె బాల గురవయ్య, సీనియర్ ఎన్ సీసీసీ సార్జంటు కె రామ శేఖర్, రెడ్ క్రాస్ సిబ్బంది ఎన్ సీసీ క్యాడట్లు పాల్గొన్నారు.

## ఇలా అయితే ప్రమాదాలు జరగవా...?



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పచ్చాకు కూలీలను ట్రాక్టర్లో ఎక్కించుకొని వచ్చేటప్పుడు ఇలా ప్రయాణం చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయంపై పలుసాలు జరుగుమల్లి ఎస్ఐ బి.మహేంద్ర పచ్చాకు యాజమాన్యం కౌన్సిలింగ్ చేపట్టిన యధావిధంగానే ఉంది మార్పు రాలేదు. వచ్చాక తెచ్చేటప్పుడు కూలీలను ట్రాక్టర్లో ఎక్కించుకో రాదని తద్వారా ప్రమాదం జరిగితాయని ఎస్సై పరుషాలు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదు ఇలా టాక్టర్లు ప్రయాణం చేయడం ద్వారా ఏ క్షణంలో ఏ ప్రమాదం సంభవిస్తుందో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేసే పరిస్థితి దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మార్పు రాకపోతే ప్రమాదం జరిగేటప్పుడు ఏమి చేయలేని పరిస్థితి ఈ విషయంపై ఎస్సైని ప్రశ్నించగా పలుసార్లు చెప్పినప్పటికీ వాళ్లు మార్పు రావటం లేదని ప్రమాదం జరిగేటప్పుడు కేసు నమోదు చేసింది జైలుకు పోతే గాని మార్పు రాదని ఎస్ఐ తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సిబిసిఐడి దర్యాప్తు చేయాలి



దర్శి, మేజర్‌న్యూస్: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆ కేసును సిబిసిఐడికి బదలాయించి ప్రత్యేక దర్యాప్తు చేయించి పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్ చేస్తూ దర్శిలో దర్శి రీజినల్ పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ దళిత సంఘాల ఆధ్వర్యంలో క్రిస్టియన్ పాలెం నుండి గడియార స్తంభం వరకు నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ శ్రావణ్ కుమార్‌కి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కావలకుంట్ల గోవింద్ ప్రసాద్, ప్రేమ్ కుమార్, దేవ ప్రసాద్, పాస్టర్ సంఘం నాయకులు గల్లెపోగు ఏసుదాసు, కొదమల ప్రసాదు, గౌడపేరు పాలు, పాలిపోగు డ క్లాస్, కూరాకుల డేనియల్ ఫాల్ క్రైస్తవులు దళితులు పాల్గొన్నారు



## జాలాది మోహన్‌కు కేంద్రం పురస్కారం

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం భారతీయ భాష సంస్థ ఉన్నత విద్యా శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర ´మం లో ప్రముఖ వ్యక్తిత్వ వికాసకులు చీరాలకు చెందిన జాలాది మోహన్‌కు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ ప్రకటించిన కేంద్ర పురస్కారన్ని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ చేతుల మీదగా అందుకున్నారు. వ్యక్తిత్వ వికాసకులుగా వేలాది మంది విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు, చేస్తున్నారు. మద్యపాన నిషేదించాలని పోరాటం చేశారు. కరోనా సమయంలో వేలాది మందికి, అన్న దానం, వస్త్రదానం జాలాది మెహన్ తెలుగు భాష, సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణకు నిరంతరా యంగా విశేష కృషి చేస్తున్నారు. వేలాదిమందికి వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ జాతీయ గౌర వాధ్యక్షులు లేబర్ కమిషనర్ రాచగిరి మధు రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, వి.రాఘవరావు పాల్గొన్నారు.

## రమణయ్య పంతులు కుటుంబానికి ఆర్థిక సహాయం



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో మూడు రోజుల క్రితం కొటికలపూడి రమణయ్య పంతులు గుండెపోటుతో అకాల మరణం చెందియున్నారు. గతంలో పెద్దకొడుకు, ఇప్పుడు తండ్రి మరణించడంతో, దర్శి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఈ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబ యజమానురాలు కొటికలపూడి పార్వతికి ఇరవై ఒక్క వేల రరూపాయల నగదును ఆర్ధకసహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ దేవతి వరప్రసాదు, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు దనిరెడ్డి వెంకటరెడ్డి, ట్రెజరర్ గొర్రెపాటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుములను కలసిన ఎంఈవో-2



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు మండల విద్యా శాఖాధికారి -2 గా బాధ్యతలు తీసుకున్న పి. నాగభూ షణ్ రెడ్డి , గిద్దలూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా సన్మానించడం జరిగినది. అలాగే ము త్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ని కూడా ఘనంగా సన్మాని ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జన తా పార్టీ నాయకుడు పిడతల రమేష్ రెడ్డి, స్కూల్ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మండల సమావేశం

బల్లికురవ, మేజర్‌న్యూస్: నేడు ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా రావాలని పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆమె తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు ఆయా గ్రామాల్లోని ప్రధాన సమస్యలను సమావేశ దృష్టికి తీసుకురావాలన్నారు.

## నివాసాల వద్ద మద్యం షాపు వద్దు: సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పేటేరు ప్రజలు నివాసాలు ఉండే చోట మద్యంషాపు వద్దని స్థానిక ప్రజలు ఆందోళనకు మద్దతుగా పాల్గొన్న సిపిఐ, సిపిఎం, ఎమ్మార్పీఎస్, నాయకులు,స్థానిక ప్రజలు. మద్యం షాప్ ఆపివేయాలని అంటూ షాపు ముందు స్థానిక ప్రజలతో ధర్నా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుపి. నాగాంజ నేయులు మాట్లాడుతూ ప్రజలు వ్యతిరేకిస్తున్న చోట మద్యం షాపు ఏర్పాటు చేయవద్దు అని డిమాండ్ చేశారు, సిపిఎం కార్యదర్శి సిహెచ్ మణిలాల్ ఎంఆర్పీ నాయకులు భాస్కర్,కిషోర్, భిక్షాలు,నాగేశ్వరరావు,సిపిఐ పార్టీ నాయకులు జి.బాలాజీ, బండారు శ్రీనివాసరావు లు మాట్లాడుతూ నూతనంగా కల్లుగీత కార్మికుల పేరుతో అనుమతి తెచ్చుకున్న మద్యం షాపుల యజమానులు ప్రజల నివాసాలు ఉండే చోట మద్యం షాపులు ఏర్పాటు చేయాలని ఆలోచన విరమించుకోవాలని,నిబంధనలను ఎలా ఉన్నప్పటికీ ప్రజలు వ్యతిరేకిస్తే అధికార యంత్రాంగం,మరియు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని మరోచోటకి మద్యం షాపులు మార్పు చేయాలని డిమాండ్ చేశారు,మద్యం షాప్కు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా షాపును ఇక్కడ ప్రజల నివాసాల నుండి మరోచోటికి తరలించే వరకు జరిగే ఆందోళనల కార్యక్రమాల్లో తమ పార్టీలు మద్దతు గా పాల్గొంటామని తెలిపారు. ఆందోళనలో పాల్గొన్న నాయకులు ఫోన్ ద్వారా ఎక్సైజ్ సిఐ మరియు షాప్ యజమానితో చర్చించిన నేపథ్యంలో సాయంత్రం లోపు షాపుని ఇక్కడి నుండి మరోచోటకు మార్చడానికి చూస్తామని సానుకూలంగా స్పందించారు,మరో పక్కన షాపును మరో చోటకి తరలించకపోతే రేపటి నుండి నిరాహార దీక్షలు చేపడతామని స్థానిక మహిళలు తెలిపారు,ఈ నిరసన కార్యక్రమాలో కార్యక్రమంలో పేటేరు కొత్తపేట,చందోలు గూడెం నివాస ప్రాంతాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## జీవనోపాధుల, ఆర్థిక ప్రణాళికలు తయారు చేయాలి



కొండపి, మేజర్‌న్యూస్: మండలంలో ఉన్నటువంటి 1215 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి 12150 మంది స్వయం సహాయక సంఘ సభ్యుల కుటుంబాలకు రాబోవు ఆర్థిక సంవత్సరం 2025-26 సంవత్సరానికి జీవనోపాదుల, ఆర్థిక ప్రణాళికల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్ కృష్ణకుమారి శుక్రవారం తెలియజేశారు. శుక్రవారం మండలంలోని డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ బి.గోపీనాథ్ అధ్యక్షతన అనకర్లపూడి క్లస్టర్ పరిధిలోని అనకర్లపూడి, నెన్నూరుపాడు, గుర్రప్పడియ, మూగచిం తల, ముప్పరాజుపాలెం గ్రామ సంఘాలకు సంబంధించి వివోఏలకు ఎన్యూమేరేటర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రత్యేక అధికారిణి కృష్ణకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెర్ఫ్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్క స్వయం సహాయక సంఘ సభ్యుల కుటుంబాల జీవనోపాదుల ఆర్థిక నివేదికలను తయారుచేసి యాక్షన్ ప్లాన్‌ని ప్రభుత్వానికి సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఏపియం గోపీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆండ్రాయిడ్ ఫోన్లో మొబైల్ యాప్ ఇవ్వటం జరిగిందన్నారు. ఈ యాప్‌లోనే సంబంధిత స్వయం సహాయక సంఘ సభ్యుల వివరాలు ఆర్థిక నివేదికలు జీవనోపాదులు తదితర వివరాలను నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మర్రిపూడి కామేశ్వరి, అనకర్లపూడి సీసీ వి.కృష్ణారెడ్డి, అకౌంటెంట్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మంగమ్మకు పాపారావు ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: సిపియం నియోజక వర్గ నాయకులు తాండవ రంగారావు తల్లి మంగమ్మ భౌతిక కాయాన్ని పలువురు ప్రముఖులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, సిపియం ప్రకాశం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు మొత్తం అండగా నిలబడటం ద్వారా మాత్రమే ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం సాధ్యమని మంగమ్మ ఆనారోగ్యంతో మరణించడం రంగారావుకి వ్యక్తి గతంగా ఉధ్యమ పరంగా తీరనిలోటన్నారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.వి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, జిల్లా సినీయర్ నాయకులు జాలా అంజయ్య, బాపట్ల జిల్లా సిపియం నాయకులు మెండ్రు ఆంజనేయులు, దరిశి తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, పట్టణ కస్టర్ నాయకులు నారపుశెట్టి మధు, జూపల్లి కోటేశ్వరరావు, సిపిఐ దరిశి ఏరియా కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, కోటంశెట్టి హనుమంతరావు, కరుణానిధి, మాజీ ఎ.జి.పి మారం రాజశేఖరరెడ్డి, యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శులు మీనిగ శ్రీనివాసరావు, టి.రాజశేకర్, అట్లూరి రామారావు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, యం.రమేష్, పి.బాలనరసయ్య, సిపియం దరిశి, ముళ్ళమూరు, దొనకొండ మండల కార్యదర్శులు సందు వెంకటేశ్వర రావు, కె.వి.పిచ్చయ్య, వెల్లంపల్లి ఆంజనేయులు, చిరుపల్లి అంజయ్య తదితర నియోజక వర్గ నాయకులు అమెకు నివాళులు అర్పించి రంగారావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: డియస్సి రిక్రూట్మెంట్ పరీక్షలకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ కొరకు అర్హులైన బాపట్ల జిల్లాకు చెందిన బీసీ,ఇబీసీ కులములకు చెందిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులును వెనుకబడిన తరగతుల సంక్షేమము, సాధికారిత అధికారి వారి కార్యాలయము, బాపట్ల జిల్లా వారికి దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, ఉచిత ఆన్లైన్ శిక్షణ కొరకు టెట్ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే అర్హులని, అభ్యర్థుల యొక్క ఎంపిక విధానం టి. టి. సి.మార్కుల ఆధారంగా అభ్యర్థులును ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ శిక్షణా నిర్వహించబడును. అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు 10వ తరగతి, టి.టి.సి. మార్కుల లిస్ట్, టెట్ మార్కుల లిస్టు, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.1,00,000 లోపు మాత్రమే), ఆదార్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరిచి అభ్యర్థులు వెనుకబడిన తరగతుల సంక్షేమము సాధికారిత అధికారి, బాపట్ల జిల్లా కార్యాలయమునకు దరఖాస్తు చేసుకొనవలసి ఉంటుందని, ఇతర వివరములకు ఫోన్ నెంబర్: 9866251789, 6309335544 వెనుకబడిన తరగతుల సంక్షేమము సాధికారిత అధికారి కార్యాలయము, బాపట్ల పబ్లిక్ స్కూల్, కర్లపాలెం రోడ్, బాపట్ల జిల్లా వారిని సంప్రదించగలరని కోరారు.



## పరీక్ష సెంటర్‌ను పర్యవేక్షించిన ఎస్సై మాధవరావు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎస్సై కె.మాధవరావు అనంతరం మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజుని కలిసి పరీక్షలు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు ఎండలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థిని విద్యార్థులకి చల్లటి నీరు ఏర్పాటు చేయాలని ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లింపు

పెద్ద దోర్నాల మేజర్‌న్యూస్: పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువుకు సంబంధించి పశు యజమానిదారునికి అటవీ క్షేత్రాధికారి చేతుల మీదగా నష్టపరిహారం చెల్లింపు. వివరాలలోకి వెళితే కొర్రప్రోలు రేంజ్ పరిధిలోని నల్లగుంట్ల బీటు నందు ఇటీవల అడవికి మేతకు వెళ్లిన పశువుపై పెద్దపులి దాడి చేసి చంపినది. చనిపోయిన పశువుకి నష్టపరిహారం క్రింద . డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం వారు రూ. 55,000/- చెక్కుని మంజూరు చేసినారు. తేది:28-03-2025 న ప్రసన్న జ్యోతి, అటవీ క్షేత్రాధికారి, కొర్రప్రోలు వారి చేతుల మీదగా రేంజ్ కార్యాలయం నందు పశు యజమా నిదారుడైన నల్లగుంట్ల గ్రామానికి చెందిన గరిక. నాగయ్యకు రూ. 55,000/- చెక్కును అందజే యడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి సంబం ధించి అటవీ సమీప గ్రామ ప్రజలను ఉద్దేశించి అటవీ క్షేత్రాధికారి వారు మాట్లాడుతూ... వన్యప్రా ణుల దాడిలో మరణించిన పశువులకు తగు నష్టప రిహారం చెల్లిస్తామని ఎవరూ కూడా వన్యప్రాణులకు హాని తలపెట్టవద్దని తెలియజేసి నారు. ఈ యొక్క కార్యక్రమంలో అన్వర్ భాషా, ఫారెస్ట్ సెక్షన్ అధికారి, బాల చెన్నయ్య, ఫారెస్ట్ బీట్ అధికారి, మోహన్ బాబు అసిస్టెంట్ బీట్ అధికారి మరియు తిరుపతి నాయక్, ఈడీసీ చైర్ పర్సన్ పాల్గొన్నారు.

## విద్యుత్ భారాలు సంహరించుకోవాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మారుతుందని 1990వ దశకం నాటి మాటే నేటికీ రుజువైందని మండల సిపిఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య అన్నారు. శుక్రవారం వెలిగండ్ల విద్యుత్ సబ్స్టేషన్ కార్యాలయము నందు నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం 32,000 కోట్ల విద్యుత్ భారాలను జనం నెత్తిన మోపిందని, కూటమి పార్టీలు విద్యుత్తు చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని మాట ఇచ్చారు. ప్రజలు నమ్మి గెలిపించారు అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ఛార్జీలు పెంచలేదని డిసెంబరు, ఫిబ్రవరి నెలలో రెండుసార్లు 15,485 కోట్లు సర్దుబాటు చార్జీల భారాన్ని మోపి ముక్కు పిండి మరి ప్రజల వద్ద వసూలు చేశారని వారన్నారు. ప్రజలు నూతన దోపిడీ రూపాలను గమనించి అద్భుత బారాలకు కారణమైన సంస్కరణపై పోరాటం సాగించాలని, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దంటూ చైతన్యవంతులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఆ పిలుపులో భాగంగా ట్రూ ఆఫ్ సర్దు బాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఉపసంభరించుకోవాలని, షేకి ఒప్పందం రద్దు చేయాలని, టైమ్ ఆఫ్ డే విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఖండే బాలకృష్ణ శ్రీరాములు, చెన్నారెడ్డి, రాయల నడిపియ్యా, రేగలగడ్డ చినమాల కొండయ్య, రాయల మాలకొండయ్య, చీదర్ల అంకయ్య, కాకర్ల ధనుంజయ, కారంపూడి రమణయ్య, గోరిగ కాశి, తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ పార్క్ రిసార్ట్స్ ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం అడవి పల్లెపాలెం గ్రామంలో వాటర్ పార్క్, రిసార్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాస రావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులు అధైర్య పడవద్దు మీకు అండగా మేమున్నాం: సంయుక్త



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు జిల్లా కలెక్టర్ ప్రఖార్ జైన్ అధ్యక్షతన పొగాకు సాగు చేసిన రైతులు, వివిధ కంపెనీ ప్రతినిధులతో విచారణ నిర్వహించటం జరిగింది. గడచిన సోమవారం నల్లమడ రైతు సంఘం ప్రతినిధులు, పలువురు రైతులు ప్రజా పరిష్కార వేదిక వద్ద ఇచ్చిన బర్లీ పొగాకు రైతులకి న్యాయం చేయండి, కొనుగోలు చేయాలని వినతిని కలెక్టర్ కి అందజేశారు. ఈ అర్జీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వివిధ కంపెనీల ప్రతినిధులు అనగా ఐ టి సి, జిపిఐ, అలియన్స్ కంపెనీల ప్రతినిధులకు సమాచారం ఇచ్చి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులను పొగాకు,నల్లబర్లీ కొనుగోలుకు గల ఇబ్బందులను, కారణాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వారి యొక్క ప్రస్తుత సమస్యను కొనుగోలులో నల్లబర్లు, పొగాకు కొనుగోలు ఇంకా ప్రారంభంకాలేదని గతంతో పోలిస్తే విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లమల రైతు సంఘం నాయ కులు కొల్లా. రాజమోహన్, కారుమంచి విజయ కుమార్, ఐటిసి, జిపిఐ, అలియన్స్ కంపెనీల ప్రతిని ధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్‌ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్తు ఛార్జీలను వెంటనే తగ్గించాలి




కనిగిరి ,మేజర్‌న్యూస్: పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపియం ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు మాట్లాడుతూ ట్రూ అప్, సర్ చార్జీ వంటి సద్దుబాటు చార్జీలంటూ ప్రజలపై భారాలు మోప డాన్ని ఆయన ఖండించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గి స్తామని ఎటు వంటి చార్జీలు పెంచమని చెప్పిన కూట మి ప్రభుత్వం మాట తప్పిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే బషీర, ప్రసన్న, నరేంద్ర, ఏడుకొండలు, పిచ్చయ్య, వెంకటమ్మ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నేర సమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ

బాపట్ల మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలోని సమావేశ హాలులో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిటిఎన్ఎస్ నివేదికను ఆధారం చేసుకొని కేసుల దర్యాప్తు, ఛార్జ్ షీట్ నమోదు, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికల పై నిఘా, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రాత్రి సమయాలలో గస్తీ విధులు, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై తీసుకోవలసిన చర్యలు, శక్తి యాప్ గురించి అవగాహన, పి.జి.ఆర్.ఎస్ అర్జీల విచారణ తదితర విషయాల పై జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలను, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడాన్ని పూర్తిస్థాయిలో కంట్రోల్ చేయాలన్నారు. హైవే ల దగ్గరలో ఉన్న వెంచర్లు, శిథిలావస్థలో, నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డలుగా మారుతున్నాయన్నారు. అటువంటి ప్రదేశాల పై నిఘా ఉంచాలన్నారు. తరచూ ఆ ప్రదేశాలను సందర్శిస్తూ ఉండాలన్నారు. డ్రోన్ ల సహాయంతో నిర్మానుష్య ప్రదేశాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తగిన



చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రదేశాలను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయాలన్నారు. అ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు, బ్లింకింగ్ లైట్స్, జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయడం, చెట్ల పొదలను తొలగించడం వంటి చర్యలతో పాటు ఆ ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన కూడళ్ళు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు, వాణిజ్య దుకాణాలు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆదిలోనే నేరాలను నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కేసులను చేదించడంలో సీసీ కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. వాటిని ఉపయోగించి త్వరితగతిన అత్యంత సులువుగా కేసుల దర్యాప్తు నిర్వహించవచ్చునన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. అర్జీలు మరలా మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పోలీస్ స్టేషన్లకు, పోలీస్ కార్యాలయాలకు వచ్చే అర్జీ దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యను కూలంకషంగా విని తగిన చర్యలు తీసుకుంటామని భరోసాను వారికి కల్పించాలన్నారు. అర్జీ దారుల పట్ల దురుసుగా ప్రవర్తించినా, దూషించిన ఉపేక్షించబమని హెచ్చరించారు.వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందన్నారు. దీనికి ప్రధాన కారణం వేసవి సెలవుల్లో చాలామంది విహారయాత్రలకు బంధువుల ఇళ్లకు తీర్థయాత్రలకు వెళుతుంటారన్నారు. ఆ సమయాలలో వారి గృహాలలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. అంతేకాకుండా వేసవి తాపంతో చాలామంది ఆరుబయట నిద్రిస్తూ ఉంటారన్నారు. ఆ సమయంలో ఇంటికి తాళాలు వేయకుండా ఉండడంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. కనుక పోలీస్ అధికారులు వారి పరిధిలో గస్తీ విధులను ముమ్మరం చేయాలన్నారు. ఎవరైనా అనుమానితులు తారసపడితే వారిని విచారించి మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు.

## నగరంలో ఎక్కడా చెత్త కనపడకూడదు: కమిషనర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పాలక సంస్థ కమీషనర్ శుక్రవారం నగరపాలక సంస్థలో శానిటేషన్ విభాగము నందు చెత్తను తీసుకుని వెళ్ళు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి చెత్తను తీసుకొని వెళ్లే ట్రాక్టర్ బాడీ హెయిట్‌ను పెంచవలసినిదిగా ఆదేశాలు ఇచ్చారు. అలానే చెత్తను ట్రాక్టర్ నిండిన తరువాత మాత్రమే ఆ చెత్తను గుత్తికొండవారిపాలెంలో గల డంపింగ్ యార్డ్‌కి మాత్రమే తరలించాలి అని అలా కాకుండా వేరే చోట్ల పోసినట్లు అయితే వెంటనే ఆ ట్రాక్టర్‌ని అదే రోజు నుంచి ఆపివేయబడును అని కమీషనర్, ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులను హెచ్చరించారు. అలానే ట్రాక్టర్లలో చెత్తను తీసుకోని వెళ్తున్నప్పుడు ఆ చెత్తను తప్పనిసరిగా పూర్తిగా పట్టాను కప్పి కవర్ చేసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి శానిటరీ సూపర్వైజర్‌కి తెలిపారు. ప్రతి ఒక్క డ్రైవర్ కూడా తప్పనిసరిగా వాలిడ్ లైసెన్స్ కలిగియుండాలి అని అలానే ట్రాక్టర్ కూడా తప్పనిసరిగా ఆర్సీ బుక్స్ ఉండాలి అని తెలిపారు. ప్రతి చెత్తని తీసుకువెళ్లు ట్రాక్టర్లుకు తప్పనిసరి ఒంగోలు నగరపాలక సంస్థ అని నేమ్ బోర్డు పెయింట్‌తో రాయించాలి అని అసిస్టెంట్ కమీషనర్, శానిటరీ సూపర్వైజర్లకి



సూచించారు. లోడర్స్ పని చేస్తున్న వర్కర్స్ అందరూ కూడా తప్పనిసరైన మధ్యాహ్నం 2వరకు పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. ట్రిప్ షీట్ ద్వారా ఏ ట్రాక్టర్ ఈని ట్రిపుల్ తిరిగింది అని ప్రతిరోజు సాయంత్రం ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ట్రాక్టర్‌కు జిపియస్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి అని, ప్రతి రోజు జీపీఎస్ రిపోర్ట్, ట్రిప్ రిపోర్ట్ కంపేర్ చేసి ఏమీ అయినా తేడాలు ఉన్న ఎడల వారిని వెంటనే పనులనుంచి తొలగించబడును అని కమీషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావుతో పాటు, అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన నామన: మత్తి



బాపట్ల, మేజర్‌న్యూస్: పర్యటకశాఖ, సంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ బాపట్ల విచ్చేసిన సందర్భంగా బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, రేపల్లె సమన్వ యకర్త మత్తి భాస్కర రావు దుశ్యాలువా తో సన్మా నించి సాదరంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్ర మంలో బాపట్ల రూరల్ మండలం అధ్యక్షులు దాసరి ఏసుబాబు, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), ఇక్కుర్తి చక్రపాణి, నామన శ్యాంకుమార్, సతీష్, కాటూరి రత్నకుమార్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకు పది మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు









బాపట్ల, మేజర్‌న్యూస్: విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 21 మంది పోలీస్ అధికారులు సిబ్బందిని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడికి నేరం జరిగిన 9 నెలల లోపే జీవిత ఖైదు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్సై రమేష్, కోర్టు కానిస్టేబుల్ నాగేశ్వరరావు లను, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులోని నిందితునికి యావజ్జీవ కరాగర శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్న బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావు, బాపట్ల రూరల్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ శివయ్య లను లోక్ అదాలత్ లో రాజీమార్గంలో ఎక్కువ





కేసులు పరిష్కరించిన కర్లపాలెం ఎస్సై రవీంద్ర, అద్దంకి సీఐ సుబ్బరాజు, చీరాల వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు లను, సైబర్ నేరాలను ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ శ్రీకాంత్, చీరాల టూ టౌన్ సిఐ నాగభూషణం, అమర్తలూరు ఎస్సై అమరవర్ధన్, సైబర్ సెల్ మహిళా కానిస్టేబుల్ కీర్తి, ఐటీ కోడ్ మహిళా కానిస్టేబుల్ తబిత, ఐటి కోర్ కానిస్టేబుల్ రామ్మోహన్ రావు లను, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సోషల్ మీడి యా సెల్ కానిస్టేబుల్ రాజకుమార్, డిసి ఆర్బి కానిస్టేబుల్ సువర్ణరాజు, వెంకటేశ్వర్లు లను, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సాధికారత, లింగ సమాన త్వం చాటే విధంగా వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన ఉమెన్ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, మహిళా కానిస్టేబుల్ వెన్నెల లను ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ సెల్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి స్వయంగా ప్రశంసా పత్రాలు ఇచ్చారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న నూతన భవన నిర్మాణము మరియు మరమ్మతు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్(అభివృద్ధి కమిటీ సభ్యులు-పూర్వపు విద్యార్థి) షేక్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. విద్యార్థుల చదువులకు ముడి పడిన అంశమని భవన నిర్మాణం పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రసూల్‌కు సూచించారు. కళాశాల అభివృద్ధి కొరకు పి.ఎం ఉష పథకం కింద ఐదు కోట్లు మంజూరు కావడం చాలా హర్షదాయకమన్నారు. భవనములు ఉపయోగంలోనికి వస్తే ఈ కళాశాలకు పూర్వపు వైభవం మరలా వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జె.ఉషారాణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యువ నాయకత్వ శిక్షణా కార్యక్రమం, ఉద్యోగ అవకాశాల శిబిరం

గిద్దలూరు మేజర్ న్యూస్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 5 వరకు వానప్రస్థ ఆశ్రమం భువనగిరి తెలంగాణ నందు యువ నాయకత్వ శిక్షణా శిబిరం ఉద్యోగ అవకాశాల శిబిరం చైతన్య కిషోర్ ఆధ్వర్యంలోనిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బిఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు శిక్షణ తరగతులకు 18 నుండి 35 సంవత్సరముల వయసుగల యువతి యువకులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు మీ ఇంటి వద్దనే ఉద్యోగ అవకాశాల శిబిరం ఏర్పాటు, ఆరోగ్య నిర్వహణ, దృష్టిని పదునుపెట్టడం, భావోద్వేగబుద్ధి,లక్ష్యసాధన,నాయకత్వ నైపుణ్యాలు, సమయ నిర్వహణ, అద్భుతమైన కమ్యూనికేషన్స్ నైపుణ్యాలు, బలహీనతలు మరియు బలాలను కనుగొనుట, ఉచిత గృహ పాలన శిక్షణ కార్యక్రమము వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మీ భవిష్యత్తును మలుచుకునే సువర్ణ అవకాశాలు ఉచిత శిక్షణ పొందడానికి మరియు మీ కోసం ఉన్న ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకోవడానికి హాజరవ్వాలని బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు కోరారు వివరాలకు 91604 05397, 99890 98189 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## బాబా ఆలయ పూర్వ పాలక వర్గానికి ఘన సన్మానం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానం నందు నూతన కార్యవర్గ పరిచయ కార్యక్రమం, పాత కార్యవర్గ అభినందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. గత 14 సంవత్సరాల నుండి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం వారి కార్యవర్గం చేసిన ధార్మిక, అనేక అభివృద్ధి కార్యక్రమాలు మరియు సాంఘిక సేవా కార్యక్రమాల గురించి సభలోని వక్తలు కొనియాడారు. సభ అనంతరం ఆలయ పూర్వ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులను మరియు కార్యదర్శి పెన్నా వెంకటేశ్వర్లును ఆలయ కార్యవర్గం ఘనంగా సన్మానించారు. అనంతరం దేవకి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాబా ఆలయ పునర్నిర్మాణమునకు,అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన పట్టణ ప్రజలకు,భక్తులకు, సాయి సేవ మహిళా బృందం కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలయ అభివృద్ధికి పాత కొత్త కమిటీలు కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు బోయిళ్ల తిరుపతిరెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు కొప్పరపు సత్యాలు,బాలు ఓబుల్ రెడ్డి, ముచ్చర్ల ధర్మారావు, కొలిపర్తి మారుతి కుమార్, వాగిచెర్ల వెంకటేశ్వర్లు, విసి రామ శాస్త్రి, మాలకొండేశ్వరరావు ప్రసంగించారు. మాకినేని సాయిరాం, శానికొమ్ము తిరుపతిరెడ్డి, మారెళ్ళ ఉమాకాంత్, మండ్ల వెంకటేశ్వర్లు, పల్లా మాలకొండ రాయుడు, పాల్గొన్నారు. గంగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, శ్రీరామ్ మురళి వందన సమర్పణ చేశారు.

## అయినముక్కలలో ఫ్రై డే డ్రై డే

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని అయిన ముక్కల గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రైడే డ్రై డే, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. వారంలో ప్రతీ శుక్రవారం నిల్వ నీరు పారబోసి, శుభ్రంగా తుడిచి, ఎండబెట్టి వాడుకోవాలని కూడా చెప్పారు. ఫ్రిజ్ లు, పూల కుండీ లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ప్లాస్టిక్ వ్యర్థాలు, కూలర్‌లలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని కూడా చెప్పారు. లార్వా సర్వే చేసి లార్వా తొలగించినారు. కరపత్రములు పంచినారు. మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, హెల్త్ అసిస్టెంట్ జే.వెంకటేశ్వరరెడ్డి, ఆరోగ్య కార్యకర్త సుబ్బాయమ్మ, ఆశా కార్యకర్తలు, సౌజన్య, సికోర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణాల్లో విస్తరిస్తున్న 'అమేజాన్ ఫ్రెష్'

### - నాణ్యతతో కూడిన కిరాణా సరుకులు, కూరగాయాలు, పండ్లు విక్రయాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : చిన్న పట్టణాల్లో కూడా అమేజాన్ ఇండియా అమేజాన్ ఫ్రెష్ విస్తరిస్తుంది. దేశవ్యాప్తంగా 170పైగా నగరాలు, పట్టణాల్లో తన సేవలను కొనసాగిస్తుంది. తాజాదనం, నాణ్యతను నిర్ధారించడానికి, అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు పండ్లు, కూరగాయలను 11,000 రైతుల నుండి సేకరిస్తారు. అన్ని ఉత్పత్తులు కస్టమర్ వద్దకు చేరడానికి ముందు తీవ్రమైన '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ప్రక్రియకు గురవుతాయి. నాణ్యత కోసం ఈ నిబద్ధత అనేది అమేజాన్ ఫ్రెష్ కోసం పెరిగిన కస్టమర్ల ప్రాధాన్యతకు తోడ్పడింది. అమేజాన్ ఫ్రెష్ ఇండియా డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ 170పైగా పతట్టణాలు, నగరాలకు మా విస్తరణ అనేది భారతదేశపు టియర్- 2, టియర్-3 పట్టణాలు, నగరాలు, అంతకు మించి చేరుకోవడాన్ని విస్తరించడానికి అనుమతినిచ్చింది. పోటీయుత ధరలకు కస్టమర్లు ఉన్నతమైన నాణ్యత గల కిరాణా సరుకులు పొందేలా, వారి ఇంటి వద్ద సౌకర్యవంతంగా అందచేయడానికి అవకాశం కల్పించింది. ఇంకా ఎన్నో పట్టణాలకు అమేజాన్ ఫ్రెష్ విస్తరణ అంటే మరింత మంది కస్టమర్లు ఇప్పుడు అమేజాన్ ఫ్రెష్ విక్రేతలు, బ్యాంక్ భాగస్వాముల నుండి గొప్ప ఆదాలు, ఉత్తేజభరితమైన డీల్స్‌ను ఆనందిస్తూనే తమ వారపు, నెలవారీ కిరాణా బాస్కెట్లను రూపొందించుకోవడం అని అర్థం. ఈ విస్తరణ అనేది భారతదేశంవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల కోసం ఆన్ లైన్ కిరాణా షాపింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చడానికి సిద్ధంగా ఉంది.

## సెంటు భూమి ఇవ్వం - ప్రాణాలైనా అర్పిస్తాం : మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రా మానికి చెందిన సుమారు 8300 ఎకరాలకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ కంపెనీ వారికి జీవో విడుదల చేయటం దారుణమని మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ పరిశ్రమకు 69 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటుకు 49 వేల కోట్లు సబ్సిడీ ఇవ్వటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమల పేరుతో వేల ఎకరాలు బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం రైతులను దగా చేయటం ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలైనా అర్పిస్తాం కానీ సెంటు భూమి ఇవ్వబోమని తెలిపారు.కరేడు నుండి బింగినపల్లి గ్రామం వరకు వేల ఎకరాలు అవసరమా,గ్రామ సభలు పెట్టకుండా రైతుల ఆమోదం లేకుండా జీవోలు జారీ చేయడం,రైతుల ఆమోదం లేకుండా భారీ పరిశ్రమలు ఏ విధంగా ఏర్పాటు చేస్తారన్నారు. రైతులు కోర్టులను ఆశ్రయించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని పచ్చని పంట పొలాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయమని ఏ చట్టము చెప్పలేదని, ముందుగా రైతుల భూములను తీసుకొని తరువాత గ్రామం ఖాళీ చేయమని చెప్పే విధంగా కుట్రపూరితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. త్వరలో గ్రామంలో ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉప సంహరించుకునే విధంగా ప్రయత్నం చేయాలని, లేని యెడల తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన తెలిపారు.

## ప్రజలపై విద్యుత్తు భారాలు ఉపసంహరించుకోవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై విద్యుత్తు చార్జీల ఇంధన సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలు సెస్సులు రద్దు చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమంతునిపాడు మండలంలోని నందనవనం విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని విద్యుత్తు రంగంలో ప్రజా వ్యతిరేక సంస్కరణ అమలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై 32వేల కోట్ల రూపాయలు హారాలు మోపాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కత్తి ఏబు, జుటికే ఏలియా, ఎస్.వెలు గొండయ్య, రాములు, వెంకటేశ్వర్లుతోపాటు స్థానిక వినియోగదారులు ఉదయ్ కిరణ్ ప్రణయ్, ఎం.శ్రీను, కావేటి వెంకటేశ్వర్లు, ప్రియ ఆనంద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు డ్రోన్‌ను బహుకరించిన ముత్యాల బ్రదర్స్



కొమరోలు, మేజర్ న్యూస్: మండలంలో ఆకతాయిల ఆటకట్టించడా నికి, అసాంఘిక కార్యక్రమాలు నిరోధించడానికి స్థానిక పోలీస్ స్టేషన్‌కు డ్రోన్ కెమెరా అవసరమై దాతలను సహకరించాలని కోరడంతో స్పందించిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి, తన తమ్ముడు ముత్యాల సుబ్బారెడ్డి ద్వారా కొమరోలు పోలీస్‌స్టేషన్‌కు డ్రోన్ కెమెరాను స్థానిక ఎస్సై జె.నాగరాజు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ తాను ఇటీవలనే బాధ్యతలు చేపట్టినప్పటికీ, మండలంలో ఎస్ఐగా గతంలో పనిచేసిన వెంకటేశ్వర్లు నాయక్ రద్దీగా ఉన్న అన్ని కేంద్రాలలో సీసీ కెమెరాలను దాతల సహాయంతో అమర్చి ఉన్నప్పటికీ, ఇంకా ప్రధానంగా అవసరమైన చోట్ల, ప్రాముఖ్యంగా డ్రోన్ కెమెరా కలిగి ఉన్నట్లయితే మండలం మొత్తాన్ని కూడా అత్యవసర పరిస్థితుల్లో అనుమానాస్పద సంఘటనలను, మనుషులను వెంటనే గుర్తించడానికి, అసాంఘిక కార్యక్రమాలను నిరోధించటానికి చాలా అవసరమై ఉన్నందున,అటువంటి డ్రోన్ కెమెరాను కొమరోలు గ్రామ పంచాయతీ పురుషోత్తం పల్లె గ్రామానికి చెందిన ముత్యాల బ్రదర్స్ సహకరించి పోలీస్ స్టేషన్కు బహుకరించటం ఎంతో అభినందించదగ్గ విషయమని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ తరపున, మండల ప్రజల తరపున దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.